జులై - 2018 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక




## పోరాటాల వెల్లువలా? సన్మానాల సరిగమలా?
## ఏవి విజయ సోపానాలు? ఏవి చరిత్ర నేర్పిన పాఠాలు?



విద్యాశాఖ కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్‌తో
ఎమ్మెల్సీ బి.నాగేశ్వరరావు, యుటియఫ్ నాయకులు




మున్సిపల్ టీచర్ల బదిలీల గురించి ఇన్‌చార్జ్ ముఖ్యకార్యదర్శితో ప్రాతినిధ్యం




మున్సిపల్ బదిలీలు ప్రమోషన్స్‌పై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటియఫ్ నాయకులు డిఎంఎ కు ప్రాతినిధ్యం



గుంటూరు ఆర్‌డి తో పిడిఎఫ్ ఎమ్మెల్సీ, యుటియఫ్ నాయకులు చర్చలు



ఫ్యాప్టో ధర్నా - డిఎంఎతో చర్చలు



ఆదిత్యనాథ్ దాస్‌కు ధర్నా నోటీసు అందిస్తున్న ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు



2008 హామీ పత్రాల టీచర్ల సమస్యపై
ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్రతో
పిడిఎఫ్ ఎమ్మెల్సీ, యుటియఫ్ రాష్ట్ర నాయకుల చర్చలు



మోడల్ స్కూల్స్ సమస్యలపై పాఠశాల విద్యా కమీషనర్ గారితో పిడిఎఫ్ ఎమ్మెల్సీ,
యుటియఫ్ రాష్ట్ర నాయకులు, ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి



నెల్లూరులో



ప్రకాశంలో

మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు

# ఐక్య ఉపాధ్యాయ

**విద్యా విషయక మాసపత్రిక**

**జులై - 2018**

**సంపుటి-44** **సంచిక : 07**



## సంపాదక వర్గం

**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ప్రధాన సంపాదకులు

**షేక్ సాబ్జీ** సంపాదకవర్గ సభ్యులు
**పి.బాబురెడ్డి** సంపాదకవర్గ సభ్యులు
**సిహెచ్.శ్రీహరి** సంపాదకవర్గ సభ్యులు
**కె.నాగమల్లేశ్వరరావు** సంపాదకవర్గ సభ్యులు


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| బోధనకు సమయం ఏది? | - 05 |
| కేంద్రం గుప్పిట్లోకి ఉన్నత విద్యా... | - 07 |
| రూపాయి పతకం ఎటువైపు.... | - 08 |
| హమ్మయ్య - హామీ ఫలించింది | - 09 |
| ఉన్నత విద్యారంగంలో పరిణామాలు | - 11 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 13 |
| మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు | - 14 |
| నిరసనలు - ధర్నాలు | - 18 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| సదస్సులు - సమావేశాలు | - 22 |
| ఏపిఎంఎస్‌టిఎఫ్ ధర్నాలు | - 29 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 32 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 34 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ` 1250-00 |
| 5 సం॥ చందా | : | ` 650-00 |
| సం॥ చందా | : | ` 150-00 |
| విడిప్రతి | : | ` 15-00 |

**Union Bank online**
A/c No.**346402010025027**
IFSC Code : **UBIN0534641**



**ఐక్య ఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 9494112533
: 0866-2973763
Website : **www.aputf.org.**
E-mail : **ikyopadhyaya1975@gmail.com**


# ఎన్నికల ముంగిట వరాల జల్లులు సన్మానాల ప్రహసనాలు

**రా**ష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తి అయింది. ఈ సం॥ ఎన్నికల సంవత్సరంగా ఉంటుంది. అధికారం నిలబెట్టుకోవటానికి అధికార పక్షం, అధికారంలోకి రావటానికి ప్రతిపక్షం ప్రయత్నించడం సహజం. కాని నాలుగు సంవత్సరాలుగా ఎన్ని పోరాటాలు, ఎన్ని ప్రాతినిధ్యాలు చేసినా ఆర్థిక పరిస్థితులను సాకుగా చూపిస్తూ దాటవేస్తు వచ్చిన ప్రభుత్వం ఈ సంవత్సరం కొన్నింటినైనా పరిష్కరించడానికి ముందుకు వస్తోందంటే ఎన్నికల అనివార్యతగానే భావించాలి.

రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కొన్ని సమస్యలకైనా పరిష్కారం లభిస్తుందనేది చరిత్ర చెబుతున్న సత్యం. కాకపోతే సమస్యల పరిష్కారానికి రాజకీయమే ప్రాతిపదిక కావటం ప్రస్తుత వైచిత్రి. నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తీవ్రమైన పోరాటాలు చేసిన ఫలితంగానే సమస్యల పరిష్కారానికి అనివార్యంగా ప్రభుత్వం ముందుకు రావలసివచ్చిందనేది అందరికీ తెలిసిందే.

హామీ పత్రాల టీచర్ల సమస్య, పిఆర్‌సి బకాయిలు..... వంటివి ఈ నేపథ్యంలో పరిష్కరించబడినవే. కాగా ప్రభుత్వం ఏదో ఆయాచితంగా వరాలు కురిపిస్తున్నట్లు, ఉద్యోగులపై అవ్యాజమైన ప్రేమ కనపరుస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే నిజమైతే 1 లక్షా 86 వేలమంది కుటుంబాలకు భద్రత లేకుండా చేసిన సిపిఎస్ ఎందుకు రద్దు చేయలేదు. 2014 జులై 13న రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటి? అవి ఎందుకు పరిష్కారం చేయడంలేదు? వాటిలో స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్లు, పండిట్, పిఇటి పూర్తి అప్‌గ్రేడేషన్, ఉమ్మడి సర్వీస్‌రూల్స్ అమలు ఎందుకు పరిష్కరించ బడలేదు? బకాయిబడ్డ రెండు డిఏల సంగతేమిటి?

పోరాటాల ఫలితంగా సాధించుకున్న రాయితీలను పాలకుల దయా ధర్మ భిక్షమన్నట్లు ప్రచారం చేయడం, సన్మానాల పేరుతో హడావిడి చేయడం పైరవీ కారులకు తంతుగా మారింది.

మెజారిటీ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈ సన్మానాల తంతును చూసి విస్తుబోతున్నారు. అధికారంలోకి రాగానే పరిష్కరించాల్సిన సమస్యలు 4 సంవత్సరాలుగా నానబెట్టి ఈ సంవత్సరమే పరిష్కారానికి పూనుకోవటం అదేదో ఘనకార్యమన్నట్లు భుజకీర్తులు పాడటం చూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. పిఆర్‌సి బకాయిల చెల్లింపు సందర్భంగా 15 రోజుల బకాయిలు విరాళంగా ఇవ్వాలన్న నిర్ణయంపై సోషల్ మీడియాలో వారు స్పందిస్తున్న తీరే దీనికి నిదర్శనం.

ఎన్నికల వేళ కొన్ని సమస్యలు పరిష్కారమైతే కావచ్చు. అంత మాత్రం చేత మౌలిక అంశాలపై ప్రభుత్వ వైఖరి ఏమిటో చూడాలి. పాఠశాలలు తెరిచి నెల రోజులైనా పాఠ్యపుస్తకాలు లేవు, యూనిఫారం లేవు, సైకిళ్ళ పంపిణీ ఊసేలేదు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన డిఎస్‌సి నియామకాలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. యాప్‌ల పేరుతో ఇబ్బంది పెట్టే పరిస్థితిలో మార్పులేదు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్‌ల ప్రమేయం పెరుగుతోంది. పిల్లలు లేరని పాఠశాలలు మూతవేస్తున్నారు. పిల్లలున్న చోట పాఠశాలలు ఏర్పాటు లేదు. సర్‌ప్లస్ పోస్టులు రద్దు చేస్తున్నారు. అవసరమైన పోస్టులు మంజూరు చేయడం లేదు. గురుకులాలు, మున్సిపల్ పాఠశాలల్లో టీచర్లు లేరని పార్ట్‌టైమ్ టీచర్లను ప్రవేశ పెట్టారు. ఇక అన్ని స్కూల్సులో ఇదే పద్ధతి పాటించేలా ఉన్నారు. అంటే రెగ్యులర్ పోస్టులు రద్దు, పార్ట్‌టైమ్ టీచర్ల నియామకాలా!

కొన్ని ఆర్థికపరమైన అంశాలు పరిష్కారం అయినంతమాత్రనే సంతృప్తిపడి, ఈ మౌలిక అంశాలపట్ల మనం మౌనంగా ఉంటే ప్రభుత్వం అదే వాస్తవమని భావించి అరకొర సమస్యలు పరిష్కరించి విద్యారంగ సమస్యలను వదిలివేసే ప్రమాదం వుంది. అదే జరిగితే మన రంగానికి, మనకి తీవ్ర అన్యాయం జరుగుతుంది.

సమస్యల కోసం పోరాడటం, పరిష్కారమైన సందర్భంలో సంతృప్తి వ్యక్తం చేయడం వరకు పర్వాలేదు. కాని సన్మానాలు, సత్కారాల పేరుతో దాసోహమనడం సరియైనది కాదు. ఆవైపుకు మళ్ళించే వ్యక్తుల, శక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మరింత చైతన్యంతో పోరాటాల్లో పాల్గొందాం. ☯

# జాతీయం అంతర్జాతీయం



సిహెచ్.శ్రీహరి
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

### కేరళలో ప్రభుత్వ స్కూళ్ళ రక్షణకు కొత్తపాలసీ

కేరళలో ప్రభుత్వ పాఠశాలల్ని రక్షించుకొనేందుకు అక్కడి వామపక్ష ప్రభుత్వం ఒకవైపు మౌలిక సదుపాయాల కల్పనలో పురోగతి సాధిస్తూ, మరోవైపు నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేస్తున్నది. త్వరలో "జనరల్ ఎడ్యుకేషన్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు" పేరుతో కొత్తపాలసీ తీసుకురానున్నది. అందులో భాగంగా 41 పాఠశాలల్ని హైటెక్‌గా మార్చడం, 45వేల తరగతి గదుల్ని స్మార్ట్ తరగతులుగా మార్చడం చేయనున్నారు. ఒక పాఠశాల ప్రవేశోత్సవంలో పాల్గొన్న కేరళమంత్రి మొయిద్దీన్ మాట్లాడుతూ "ఇటీవల కాలంలో ప్రభుత్వ స్కూళ్ళలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య కేరళ రాష్ట్రంలో గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ పాఠశాలల్ని కాపాడుకోవడం వామపక్ష ప్రభుత్వ ప్రధాన కర్తవ్య"మన్నారు.

### నూతన ఆరోగ్య పథకం ఎవరికోసం?

ఆయుష్మాన్ భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న National Health Protection Scheme (NHPS) ఆలోచనల్లో అసంబద్ధంగానూ, ఆచరణలో అసాధ్యంగాను కనిపిస్తోంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి వాంఖేడ్‌కర్ మాట్లాడుతూ "ఏ హాస్పిటల్ కూడా ఈ పథకం కేటాయించిన రేట్లకు మంచి వైద్యం అందించలేదు. సిజేరియన్ ఆపరేషన్‌కు రూ.9000/- కేటాయిస్తే తల్లీ బిడ్డలకు సురక్షితమైన వైద్యం అందుతుందా? ఇలా కనీసపు రేటులో కోత విధించడం వల్ల రోగికి అందే వైద్యం ప్రమాదకరంగా వుంటుంది" అన్నారు.

ఈ పథకానికి కేటాయించే నిధులను "జిల్లా హాస్పిటల్"కు 2 కోట్ల వంతున అందిస్తే పేదలకు మంచి వైద్యం అందించవచ్చు. మనకు డాక్టర్ల కొరత వుంది. క్యూబాలో ప్రతి పదిలక్షలమందికి 7519మంది డాక్టర్లు వుండగా భారత్‌లో కేవలం 758మంది డాక్టర్లే వున్నారు. కొత్త ప్రభుత్వ హాస్పిటల్స్ ఏర్పాటు చేయకపోవడం వల్ల షుమారు 400కోట్ల రూపాయలు ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌లు తన్నుకుపోతున్నాయి. ప్రభుత్వ హాస్పిటల్స్‌ను బలోపేతం చేయకుండా ఇలా నూతన పథకాల పేరుతో డబ్బు దారి మళ్ళించడం ఇన్సూరెన్స్ కంపెనీలకు, కార్పొరేట్లకు మేలు చేస్తుంది తప్ప పేదలకు ఏమీ ఉపయోగపడదు.

### ప్రభుత్వ ప్రచారార్భాటాలు - వాస్తవాలు

దశాబ్దాలుగా దేశ ప్రజలు చూడని అభివృద్ధిని గత 4 యేళ్ళ పాలన చూపిందని పెద్ద ప్రచారం జరుగుతోంది. కానీ ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త ప్రభాత్ పట్నాయక్ ఇది నిజంకాదు, వాస్తవం వేరుగా వుందంటాడు. "2014-18 కాలంలో తలసరి ఆదాయం 2.02 శాతం తగ్గింది. భూస్వాములు, కార్పొరేట్లు, మైనింగ్ కాంట్రాక్టర్ల ఆదాయాలను, కోట్లాది పేదల ఆదాయాలను కలిపి సగటు చేస్తే వచ్చేది తలసరి ఆదాయం. ఇందులో సంపన్న వర్గాలను మినహాయించి లెక్కవేస్తే, తలసరి ఆదాయం దారుణంగా పడిపోతుంది. అంటే గత 4 యేళ్ళకాలంలో అత్యధిక జనాభా అంతకుముందు కాలంలో పోలిస్తే మరింత పేదరికంలోని జారారు.

ఈ లెక్కలు కూడా ప్రజలందరూ ప్రభుత్వ విద్య, వైద్య సేవలు మాత్రమే వినియోగించుకొంటున్నారనే ప్రాతిపదికన చేసినవే. విద్య, వైద్యం కోసం ప్రజలు విపరీతంగా పెట్టే ఖర్చును కూడా పరిగణనలోకి తీసుకొని తలసరి ఆదాయం లెక్కిస్తే ప్రజల జీవన పరిస్థితులు ఎంతగా దిగజారాయో స్పష్టం అవుతుంది".

మరి అభివృద్ధి జరిగిందని ఎలా చెప్పగలుగుతున్నారు?

### జోర్డాన్‌లో కదంతొక్కిన యువత

అమెరికా మిత్రదేశమైన జోర్డాన్ ఆందోళనలతో అట్టుడుకుతోంది. జోర్డాన్‌లో IMF ఆదేశిత విధానాలు అమలు పర్చడంతో గత కొంతకాలంగా పేద మధ్యతరగతి జీవితం దుర్భరంగా మారింది. బ్రెడ్ సబ్సిడీ రద్దుచేసి అమ్మకం పన్ను పెంచడం, ఈ యేడాది ఆరంభం నుండి చేస్తే ఇంధన ధరలు 5రెట్లు పెరగడం, విద్యుత్ బిల్లులు 55% పెరగడం, వేతనాలు పడిపోవడం, అదుపులేని ధరలు, అవినీతి ఇటీవలి పరిణామాలు. దీంతో దేశవ్యాప్తంగా నిరసన సెగలు ప్రజ్వరిల్లాయి. యువత నిర్బంధాన్ని లెక్కచేయకుండా రాజధాని అమ్మాన్ నగరంలో నాలుగు రాత్రులు ప్రధాని నివాసాన్ని ముట్టడించారు. ఆ దేశంలో వున్న రాచరిక వ్యవస్థ కుదుపునకు గురై వెంటనే జార్డాన్ రాజు ప్రధానమంత్రి హనీముల్క్ చే రాజీనామా చేయించారు.

అర్జంటైనా, గ్రీస్ దేశాలలో లాగే జోర్డాన్‌లో పొదుపు చర్యలు చేపట్టడంతో దేశవ్యాప్త ఆందోళనలు మొదలైనాయి. వీటికి జోర్డాన్ కమ్యూనిస్ట్ పార్టీ, హిరాక్ షబాబీ అనే యువ ఉద్యమ సంస్థ నాయకత్వం వహిస్తున్నాయి.

### వాణిజ్య యుద్ధం మొదలు పెట్టిన అమెరికా

డోనాల్డ్ ట్రంప్ అమెరికా ఫస్ట్ పేరుతో ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించారు. ఏప్రిల్‌లో 3400 కోట్ల డాలర్ల విలువైన చైనా ఉత్పత్తులపై సుంకాలు విధించిన ట్రంప్, తాజాగా 1600 కోట్ల డాలర్ల విలువైన ఉత్పత్తులపై సుంకం విధిస్తున్నట్లు ప్రకటించాడు. దీనికి ప్రతిగా చైనా కూడా 3400 కోట్ల డాలర్ల అమెరికా ఉత్పత్తులపై సుంకం విధిస్తామని హెచ్చరించింది. చైనా ఉత్పత్తులపై విధించిన సుంకాలు జులై 6 నుండి అమలులోకి రానున్నాయి. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధం మొదలైంది. ప్రపంచీకరణకు, అమెరికా ఫస్ట్ అనే జాతీయ ప్రయోజనాలకు మధ్య వైరుధ్యంగాను వాటి మధ్య సంఘర్షణగానూ ఈ పరిణామాన్ని చూడాలి!

# బోధనకు సమయం ఏది?

## ఒక టీచర్ డైరీ



సి.వి.కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

కాలం ఎంతో విలువైంది. బాల్యంకూడా చాలా విలువైంది. కాలాన్ని సద్వినియోగం చేసుకోకపోతే పిల్లలు ఎంతో నష్టపోతారు.

ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బోధనేతర కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొంటున్నారని ఫిర్యాదు తరచు వింటున్నాం. ఇది ఎంతవరకు నిజం? ఒక పాఠశాలలో ఒక టీచర్ ఒక విద్యా సంవత్సరంలో రాసిన దినచర్యను పరిశీలించి ఇందులో ఎంత నిజంవుందో చూద్దాం.

2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఒక ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడి దినచర్యను (డైరీ) పరిశీలించి చూద్దాం.

12-06-2017 - తరగతి గదుల పరిశుభ్రతకు.... రిజిష్టర్స్ రాయడం, రాని విద్యార్థుల విచారణ.

---

21-07-2017 - ప్రయివేటు డైట్ పాఠశాల నుండి వచ్చిన ఉపాధ్యాయ శిక్షకులకు క్లాస్‌లు అప్పజెప్పడం.
22-07-2017 - ప్రయివేటు డైట్ పాఠశాల నుండి వచ్చిన ఉపాధ్యాయ శిక్షకులకు క్లాస్‌లు అప్పజెప్పడం.
26-7-2017 - ఫార్మెటివ్ -1 పరీక్షల నిర్వహణ
27-7-2017 - ఫార్మెటివ్ -1 పరీక్షల నిర్వహణ

---

10-08-2017 - స్వాతంత్ర్యదినోత్సవానికి ఆటల పోటీలు
21-08-2017 - టెలి కాన్ఫరెన్స్ శిక్షణ
31-08-2017 - ఫార్మాటివ్ - 2 పరీక్షలు నిర్వహణ
01-09-2017 - ఫార్మాటివ్ - 2 పరీక్షలు నిర్వహణ

---

05-09-2017 - టీచర్స్ డే... ఉదయం పాఠశాలలో సాయంత్రం మండలంలో..
11-09-2017 - స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్
14-09-2017 - సమ్మెటివ్-1 పరీక్షలు నిర్వహణ
15-09-2017 - సమ్మెటివ్-1 పరీక్షలు నిర్వహణ
16-09-2017 - సమ్మెటివ్-1 పరీక్షలు నిర్వహణ
17-09-2017 - సమ్మెటివ్-1 పరీక్షలు నిర్వహణ

---

**దసరా సెలవులు అనంతరం..**

04-10-2017 - రీ ఓపెనింగ్......... పిల్లల హాజరు తక్కువ...
13-10-2017 - డి.ఈ.ఓ. గారి ఆదేశాల మేరకు దీపావళి కవితోత్సవాల పోటీల నిర్వహణ,
16-10-2017 - గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే... కార్యక్రమాలు
20-10-2017 - స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమాలు
23-10-2017 - నవోదయ పరీక్షకు ప్రభుత్వ ఆదేశాలు, హెచ్.ఎం. ఆదేశాల మేరకు అప్లికేషన్స్, ఖచ్చితంగా ప్రతి విద్యార్థిచే అప్లై చేయించమనడం, తల్లిదండ్రులను పిలిపించడం వాటిని పూర్తి చేయించడం..
24-10-2017 - స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్
25-10-2017 - నవోదయ అప్లికేషన్స్ మిగిలిపోయిన వారికి
30-10-2017 - ఆఫీసు వర్క్... డి.టి.పి. వర్స్ మార్స్ ఎంట్రీ... ఓ.డి.ఎఫ్. డే కార్యక్రమాలు
31-10-2017 - బోర్డ్ పై విద్యార్థుల, ఉపాధ్యాయుల సమాచారం రాయడం..

---

01-11-2017 - ప్రభుత్వ ఆదేశాల మేరకు బాలల సంఘాల ఏర్పాట్లు... కంప్యూటర్ వర్క్
02-11-2017 - సంకల్పం ప్రోగ్రామ్... మీటింగ్, ఛాటింగ్...
06-11-2017 - ఒకరు లీవ్.., ఒకరు డిప్యుటేషన్.. వలన క్లాస్ ల మిక్సింగ్
07-11-2017 - సేమ్...
13-11-2017 - బాలల దినోత్సవ పోటీలు
14-11-2017 - బాలల దినోత్సవం
16-11-2017 - ఫార్మాటివ్-3 పరీక్షలు
17-11-2017 - ఫార్మాటివ్-3 పరీక్షలు
20-11-2017 - స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్
27-11-2017 - రాజ్యాంగ ఆమోద దినోత్సవం కార్యక్రమాలు
29-11-2017 - బడి ఋణం తీర్చుకుందాం. కార్యక్రమం

---

11-12-2017 - డి.ఈ.డీ. విద్యార్థుల కోసం
12-12-2017 - డి.ఈ.డీ. విద్యార్థుల కోసం
13-12-2017 - డి.ఈ.డీ. విద్యార్థుల కోసం
14-12-2017 - డి.ఈ.డీ. విద్యార్థుల కోసం
19-12-2017 - సమ్మెటివ్ -2 పరీక్షలు
20-12-2017 - సమ్మెటివ్ -2 పరీక్షలు
21-12-2017 - సమ్మెటివ్ -2 పరీక్షలు
22-12-2017 - సమ్మెటివ్ -2 పరీక్షలు
27-12-2017 - స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్
28-12-2017 - పై మీటింగ్ వలన తరగతుల మిక్సింగ్ (ఇతర ఉపాధ్యాయుల కాంప్లెక్స్, డిప్యుటేషన్)

---

3-01-2018 - సావిత్రీభాయి పూలే జయంతి కార్యక్రమాలు
6-01-2018 జన్మభూమి - మా ఊరు కార్యక్రమం (11 వ తేదీ వరకు రోజూ ఏదో ఒక కార్యక్రమం నిర్వహణకు కొంత)
22-01-2018 - సంక్రాంతి సెలవుల అనంతరం రీఓపెనింగ్ విద్యార్థుల గైర్హాజరు.. బోధన లేదు "అమ్మకు వందనం" ప్రభుత్వ కార్యక్రమం
25-01-2018 - రిపబ్లిక్ డే కార్యక్రమానికి పోటీలు , ఏర్పాట్లు
27-01-2018 - స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్
28-01-2018 - పై మీటింగ్ వలన తరగతుల మిక్సింగ్ (ఇతర ఉపాధ్యాయుల కాంప్లెక్స్, డిప్యుటేషన్)

---

01-02-2018 - ఆఫీస్ లో కంప్యూటర్ లో ప్రభుత్వ సైట్‌లలో ..మార్క్స్ ఎంట్రీ డ్యూటీ.
02-02-2018 - సేమ్ వర్క్
09-02-2018 - సేమ్
14-02-2018 - శివరాత్రి పండుగ తరువాతి రోజు కనుక పిల్లల గైర్హాజరు..
16-02-2018 - ఆఫీస్ లో కంప్యూటర్ లో ప్రభుత్వ సైట్‌లలో ..మార్క్స్ ఎంట్రీ డ్యూటీ.
17-02-2018 - స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ .
18-02-2018 - పై మీటింగ్ వలన తరగతుల మిక్సింగ్ (ఇతర ఉపాధ్యాయుల కాంప్లెక్స్, డిప్యుటేషన్)
20-02-2018 - ఫార్మాటివ్ పరీక్షలు డేటా ఎంట్రీ ఎస్.ఎస్.ఏ. సైట్‌లో
21-02-2018 - పై పనే.
23-02-2018 - బాలికా సంరక్షణ దినోత్సవం
24-02-2018 - సి.సి.ఈ. గ్రేడ్‌లు ఆన్ లైన్
26-02-2018 - కొత్త ఫార్మట్‌లో ఆర్.ఎం.ఎస్. ఏ .సైట్‌లో
28-02-2018 - ఫార్మాటివ్ పరీక్షలు -4 నిర్వహణ

---

03-03-2018 - ఫార్మాటివ్ పరీక్షలు -4 నిర్వహణ
08-03-2018 - మహిళా దినోత్సవం నిర్వహణ
09-03-2018 - వార్షికోత్సవానికి డ్యాన్సింగ్ ప్రాక్టీస్ లు
12-03-2018 - వార్షికోత్సవానికి డ్యాన్సింగ్ ప్రాక్టీస్ లు
15-03-2018 - వార్షికోత్సవం నిర్వహణ
16-03-2018 - వార్షికోత్సవం వలన పిల్లలు గైర్హాజరు.

---

12-04-2018 - కంప్యూటర్ లో సమ్మెటివ్ పరీక్షల మార్కుల ఎంట్రీ ప్రభుత్వ సైట్‌లో
13-04-2018 - కంప్యూటర్ లో సమ్మెటివ్ పరీక్షల మార్కుల ఎంట్రీ ప్రభుత్వ సైట్‌లో
17-04-2018 - సమ్మెటివ్ పరీక్షల నిర్వహణ 20-04-2018 వరకు..
23-04-2018 - మన ఊరు - మన బడి కార్యక్రమం

| | వాస్తవ పనిదినాలు | బోధించిన పని దినాలు |
|---|---|---|
| జూన్ నెల | 16 | 15 |
| జులై నెల | 24 | 20 |
| ఆగష్టు నెల | 22 | 18 |
| సెప్టెంబర్ నెల | 15 | 09 |
| అక్టోబర్ నెల | 17 | 08 |
| నవంబర్ నెల | 23 | 12 |
| డిశంబర్ నెల | 23 | 13 |
| జనవరి నెల | 15 | 09 |
| ఫిబ్రవరి నెల | 20 | 07 |
| మార్చి నెల | 23 | 17 |
| ఏప్రిల్ నెల | 18 | 14 |

---

మొత్తం కోల్పోయిన బోధనా దినములు = 75
బోధనకు మిగిలిన దినాలు 220-75 = 145

ఉపాధ్యాయుల సెలవులు - 22
మహిళా టీచర్లకు అదనంగా - 5
మిగిలినవి 145 - 27 = 118

సెలవుల అనంతరం బడి ప్రారంభమైనప్పుడు మూడుసార్లు కనీసం 6 రోజులు పిల్లలు రారు. పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ, మార్కులు చెప్పడానికి, జీతాల బిల్లుల కోసం, తల్లిదండ్రుల సమావేశాలు, వార్షిక తనిఖీలు మొ॥ వాటికి మొత్తం 10 రోజులు.

మిగిలినవి 118-10 = 108.

వార్షికోత్సవాలకు, ఆన్‌డ్యూటీలకు ఎన్ని రోజులు పోతాయో చెప్పలేము. మొత్తం మీద పిల్లలకు బోధించడానికి 100 రోజులు దొరకడం గగనం. దీనికి తోడు జనాభా లెక్కలు, వివిధ రకాల ఎన్నికలు, వాటి ట్రైనింగ్‌లు వగైరాలు అదనంగా వున్నాయి.

చదువు అనేది మానసికమైనది. చదువుకు మధ్యలో ఆటంకాలు రాకూడదు. ఆటంకాలు ఏర్పడితే శ్రద్ధ తగ్గుతుంది. ఏకాగ్రత వుండదు.

ఉపాధ్యాయులు బడిమీద, పిల్లల మీద నిరంతరం శ్రద్ధ పెట్టాలంటే అందుకు వారికి తగిన వాతావరణం కూడా కల్పించాలి. బోధనేతర విషయాలకు దూరంగా వుంచాలి. ఏనాటికైనా ఇది జరిగి తీరాలి.

పైన వివరణలలో కొన్ని ఎక్కువ తక్కువలు ఉండవచ్చు. వాటి విషయంలో రాద్ధాంతం చేయనవసరం లేదు. సారాంశం తీసుకుందాం.

టీచర్లు బోధనమీదే పూర్తిగా మనస్సు లగ్నంచేసే పరిస్థితులు ఏర్పడడానికి కృషి చేద్దాం. ☯

# కేంద్రం గుప్పిట్లోకి ఉన్నత విద్యారంగం

## UGC రద్దు ఫలితం



**వి.బాలసుబ్రహ్మణ్యం**
**పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్**

ఉన్నత విద్యారంగంపై కేంద్రం కత్తి ఝుళిపించింది. 1956 నుంచి భారతదేశ ఉన్నత విద్యారంగాన్ని ఇంతదూరం నడిపించిన యుజిసి "ఈ రంగంలో మరింత స్వయం ప్రతిపత్తి, మరింత సమగ్ర అభివృద్ధి" కోసం కాలగర్భంలో కలిసిపోతోంది. "భారతీయ విద్యార్థులకు తక్కువ ఖర్చులతో నాణ్యమైననందించడం" కూడా ఈ మహత్తర చర్యకు లక్ష్యమని కేంద్రం ప్రకటించింది!

దేశంలో 1857లో తొలి మూడు విశ్వ విద్యాలయాలు వచ్చాయి. 1956లో యుజిసి ఏర్పడింది. 1990వ దశకం దాకా యుజిసి గొప్ప పాత్రనే పోషించింది. అత్యున్నత విద్యా సంస్థలు విస్తరించడం, అద్భుతమైన మేధావులు వాటినుంచి రావడం, శాస్త్ర పరిశోధనా రంగాల్లో భారత దేశానికి గొప్ప స్థానం దక్కడం ఇవన్నీ ఈ కాలపు చరిత్రలో భాగం. అట్టడుగు వర్గాల స్థాయికి ఉన్నత విద్య విస్తరించ లేకపోవడం పెద్ద తప్పిదమేగానీ కొన్ని లక్ష్యాల్ని మాత్రం ఈ రోజుల్లో భారతదేశం సాధించింది.

1990 నుంచి పరిస్థితులు మారాయి. ఉదారవాద ఆర్థిక విధానాలు దేశంలోకి జొరబడ్డాయి దీని ప్రభావం ఉన్నత విద్యా రంగాన్ని తీవ్రంగా తాకింది. తామరతంపరగా కొత్త సంస్థలు పుట్టుకు రావడం, ఏ నియంత్రణా వీటిపై లేకపోవడం, నాసిరకపు ప్రమాణాలు, నలభై శాతం పోస్టులు మన విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా వుండిపోవడం అన్నిటినీమించి విద్య వ్యాపారమయం కావడం, అంతర్జాతీయ అవసరాలపేర విదేశీ సంస్థలుకూడా కాళ్ళూనడం ఇవన్నీ మన ఉన్నత విద్యారంగానికి పట్టిన రుగ్మతలు.

ఈ దశ ఒక సంక్షోభాన్ని తెచ్చింది. ఒక సవాలును విసిరింది. యుజిసి దీనికి తగ్గట్టు వ్యవహరించలేకపోయింది. కాలంచెల్లిన వ్యవస్థగా దీనిపై ముద్రపడ సాగింది. దీనికితోడు సమాంతరంగా వచ్చిన అఖిలభారత సాంకేతిక విద్యామండలి, "బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా", ఇండియన్ మెడికల్ కౌన్సిల్ లాంటి సంస్థలకూ యుజిసి కీ మధ్య సమన్వయంకూడా చర్చనీయాంశమైంది. యశ్‌పాల్ కమిటీని ఈ నేధ్యంలో నియమించారు.

ఇంతవరకు అర్థం చేసుకోవచ్చు. కాలానుగుణంగా మార్పులు తప్పనిసరి అవసరం. దీన్నేమీ కాదనలేము.

కానీ దురదృష్టం ఏమంటే కేంద్ర ప్రభుత్వం మొత్తం విద్యారంగాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకోడానికి ఒక అవకాశంగా మలుచుకొంది. కేంద్రీకృత వ్యవస్థను తెచ్చి, లబ్ధి ప్రతిష్టులైన ప్రజాస్వామిక భావాలున్న విద్యారంగ మేధావుల్ని తప్పించి తన కాషాయ దళానికో, కార్పొరేట్ శక్తుల చేతికో అప్పగించడానికి పూనుకొంది. ఈ నేపథ్యంనుంచి యుజిసి రద్దును చూడాలి.

యుజిసిని సంస్కరించాలి. మరింత పారదర్శకంగా, ప్రతిభావంతంగా, ఆధునికంగా మార్చితీరాలి. కానీ దాన్ని రద్దు చెయ్యడం వల్ల ఏం ఫలితం? దీని స్థానంలో ఉన్నత విద్యా కమీషన్‌ను తెస్తామని ఒక చట్టాన్ని తెచ్చి, వెబ్‌సైట్లో పెట్టి జులై 7లోగా సూచనలు తెలపమని అడగడంలో వున్న నిజాయితీ ఎంత? అనేవి మనం వెయ్యాల్సిన ప్రశ్నలు.

ఉన్నత విద్యా కమీషన్‌కు మరిన్ని కోరలు వుంటాయంటున్నారు. నాసిరకమైన, నిబంధనలు పాటించని సంస్థల్ని మూసేసే అధికారాన్ని ఇస్తామంటున్నారు. కానీ నిధుల విడుదల అధికారాల్ని తొలగించి దాన్ని మాత్రం మానవ వనరుల శాఖ గుప్పిట్లో పెట్టుకొన్నారు. కమీషన్ కార్యదర్శిగా జాయింట్ సెక్రటేరియేట్ హోదాగల అధికార్ని నియమిస్తారు. చైర్మన్, వైస్ చైర్మన్‌గాక 12మంది సభ్యులుంటారు. ప్రస్తుత యుజిసి ఎవరెంత బలహీన పరచదల్చుకొన్నా విద్యారంగ ప్రముఖుల చేతిలో వుంది. స్వతంత్రంగా వుంది. కాకుంటేదాన్ని నానాటికి నిర్వీర్యంచేశారు. కొత్తగా వస్తున్న ఉన్నత విద్యా కమీషన్ స్వభావం ఇలా లేదు.

నిధులు మానవ వనరుల శాఖ చేతిలో వుండటమంటే రాజకీయ వ్యవస్థకు దఖలు పడ్డమే. ఉన్నత విద్యకు జిడిపి 2% కేటాయించాలి. కానీ 1 శాతం మించి ఏ ప్రభుత్వమూ నిధులిచ్చిన పాపాన పోలేదు. ఏదో 10 విశ్వ విద్యాలయాల్ని అత్యున్నత ప్రమాణాలతో నడిపితే సరిపోతుందని, స్వయంప్రతిపత్తినిచ్చేస్తే అవే నిధులు సమకూర్చు కొంటాయని, ఇలా ఎన్ని నిధులు తెచ్చుకోగల్గితే అవే సమర్థవంత మైనవని నీతి ఆయోగ్ చెబుతోంది. అసలు ఉన్నత విద్య ప్రైవేట్ రంగంలో నాణ్యంగా వుంటుందనే సిద్ధాంతం వుండనేవుంది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దీన్ని భుజాన పెట్టుకొని మోస్తోంది.

ప్రతి వ్యవస్థలోకి మిత మతవాద భావజాలం వున్నవారే వచ్చి కూచుంటున్నారు. యుజిసి స్థానంలో వచ్చిన కొత్త కమీషన్ రెండు కర్తవ్యాల్ని చేస్తుంది. ఒకటి అకడమిక్, ఆర్థిక వ్యవస్థల్ని వేరుచేసి కేంద్రం గుప్పిట్లోకి మొత్తం ఉన్నత విద్యారంగాన్ని తెచ్చుకోవడం, రెండు ప్రతిభావంతులైన విద్యారంగ ప్రముఖులకు ఉద్వాసన పలికి కాషాయ మేధావులతో అత్యున్నత సంస్థల్ని నింపడం. ఇవి రెండూ సారాంశంలో కార్పొరేట్ల ఇష్టారాజ్యానికి దార్లు బార్లా తెరుస్తాయి.

## సకాలంలో వార్తలు పంపడి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# రూపాయి పతనం ఎటువైపు దారితీస్తుంది?



**కె.నాగమల్లేశ్వరరావు**
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

**రూ**పాయి విలువ పతనం దేశ ఆర్థిక వ్యవస్థకు పెనుముప్పుగా తయారయ్యే పరిణామాలు అందరినీ ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇటీవల కాలంలో పదేపదే రూపాయి మారకం విలువ క్షీణించడం మనం చూస్తున్నాం. జూన్ ఆఖరులో ఈ క్షీనత జీవిత కాల కనిష్ట స్థాయికి రూ.68.79కు చేరింది. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా జోక్యం చేసుకొని డాలర్లు ప్రవేశపెట్టి కొంతవరకు నిలుపుదల చేసింది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. మొదటి నుంచీ భారత ఆర్థిక వ్యవస్థను పటిష్టంగా ఉంచిన అనేక అంశాలను మార్పు చేస్తూవస్తున్న ప్రస్తుత పాలకుల విధానాలు కూడా ఈ పతనానికి కారణాలుగా ఉన్నాయి.

**చరిత్ర :**

అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలతో భారత ఆర్థిక వ్యవస్థను అనుసంధానించడం ద్వారా భారత్ అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తుందని, ఇది మనకు అనేక రకాలుగా పెట్టుబడులు తెచ్చిపెడుతుందని, ఆధునిక కాలంలో ఇది తప్పనిసరని కొంతమంది ఆర్థికవేత్తలు చెప్పారు. ఆ మేరకు 1980లనుంచి ప్రారంభమైన ఈ ప్రక్రియ 1991 నాటికి నూతన ఆర్థిక విధానాల పేరుతో పూర్తిగా ఇతర దేశాలపై ఆధారపడే పరిస్తిఉలు సృష్టించారు. ఈ క్రమంలో డాలరుతో పోలిస్తే (డాలరు కోసం) అనేకసార్లు మనమే రూపాయి విలువను తగ్గించుకోవలసి వచ్చింది. ఒక డాలరు ఒక రూపాయిగా ఉండే పరిస్థితి నుంచి నేడు ఒక డాలరు 70కు వపడిపోయే వరకు వచ్చింది.

**ప్రస్తుతం :**

2016లో కూడా ఇలాంటి పరిణామాలే జరిగాయి. ఆ రోజు డాలరుతో రూపాయి మారకపు విలువ రూ.68.73లకు పడిపోయి జీవితకాల కనిష్ట స్థాయికి చేరింది. మళ్ళీ ఇప్పుడు దానికంటే క్షీణించి దాదాపు రూ.70లకు చేరుతూ ఉంది. దీనికి కారణాలుగా చెప్పబడుతున్న అంశాలు చమురు ధరలు పెరగటం, కరెంటు ఖాతా లోటు పెరగటం, బ్యాంకింగ్‌రంగం దివాలా, అంతర్జాతీయ పరిస్థితులు, ద్రవ్యోల్బణం పెరగటం లాంటివి చెబుతున్నారు.

**చమురు ధరలు పెరగటం :**

అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగటం ఒక ముఖ్య పరిణామం. మొన్నటివరకు కొంత తగ్గినట్లు కనిపించినా ప్రస్తుతం ఒక బ్యారల్ చమురు ధర 75 డాలర్లకు చేరింది. ఒపెక్ దేశాలు ఉత్పత్తిని తగ్గించడం వల్ల ఈ ధరలు పెరగడం లేదు. అంతర్జాతీయంగా రాజకీయ ఒత్తిళ్ళు కూడా దీనికి కారణం. ఇరాన్ లాంటి దేశాల నుంచి పెట్రోలు కొనవద్దని అమెరికా చేస్తున్న ఒత్తిడికి భారత్ కూడా లొంగిపోవడం వల్ల చమురుకు ఎక్కువ డాలర్లు కేటాయించాల్సిన పరిస్థితుల్లో రూపాయి పడిపోతున్నది.

**కరెంటు ఖాతా లోటు పెరగటం :**

2016-17లో 1440 కోట్ల డాలర్లుగా ఉన్న కరెంటు ఖాతా లోటు (స్థూల జాతీయోత్పత్తిలో 0.6%), 2017-18 నాటికి 4870 కొట్ల డాలర్ల కు (జీడీపిలో 1.9%) పెరగడం కూడా ఆందోళనకరంగా మారింది.

**బ్యాంకుల దివాలా భయాలు :**

నోట్లరద్దు, ఎఫ్ఆర్‌డిఐ లాంటి చట్టాలతో పాటు పెరుగుతున్న నిరర్థక ఆస్తులు, బ్యాంకులను ముంచుతున్న కార్పొరేట్ శక్తుల భయాలతో కూడా రూపాయి క్షీణతకు లింకు ఉంది. 2017-18 నాటికి నిరర్థక ఆస్తుల విలువ 11.6%గా ఉండడంతో పాటు ఇది మరింత పెరుగుతుందని ఆర్‌బిఐ అంచనావేస్తుంది.

**ట్రంప్ వాణిజ్య యుద్ధం :**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ దేశాల వస్తులపై, ప్రత్యేకించి చైనా వస్తువులపై పెంచుతున్న సుంకాలు వాణిజ్య యుద్ధానికి దారితీసే పరిణామాలు కలిపిస్తున్నాయి. ఆఖరికి భారత వస్తువులను కూడా ట్రంప్ వదలడం లేదు.

**ద్రవ్యోల్బణం పెరగటం :**

ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేస్తున్నట్లు ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నా దిగుమతులపై ఎక్కువగా ఆధార పడుతన్న మన దేశ పరిస్థితి చమురు ధరలు పెరగడంతోనే మిగిలిన అన్ని వస్తువులు పెరుగుతున్నాయి. దీంతో రూపాయి క్షిణత మరింత పెరుగుతుంది.

**అంతర్జాతీయ పరిణామాలు :**

ముఖ్యంగా అమెరికా తన రక్షణ బడ్జెట్‌ను విపరీతంగా పెంచి జీ-7 దేశాలను కూడా భయపెట్టే పరిస్థితి. ఇరాన్, లిబియా లాంటి దేశాలనుంచి చమురు కొనుగోలు చేయవద్దు అని ట్రంప్ ఆదేశిస్తే భారత్‌కూడా తలూపే దుస్థితి. మరోవైపు భారత్‌నుంచి పెద్ద సంఖ్యలో తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు ఈ యేడాది ఇప్పటివరకు 7 బిలియన్ డాలర్లు దాదాపు 48వేల కోట్లవరకు వెనక్కిపోయాయి.

**ఎగుమతులకు లాభమా? :**

సహజంగా రూపాయి క్షీణత దిగుమతులకు భారమైతే, ఎగుమతులకు లాభంగా ఉండాలి. ప్రస్తుతం భారత దేశంలో ఉత్పత్తి రంగం మూలనపడి ఎక్కువగా దిగుమతులపైనే ఆధార పడుతున్నాం. ఏదైనా ఒకటీ, అర వస్తువులను ఎగుమతి చేసినా లాభమేమీ ఉండేటట్లుగా లేదు. మన రూపాయితో పాటుగా చైనా, ఇతర దేశాల కరెన్సీ కూడా కొంతమేరకు పడిపోతుండటంతో ఎగుమతులపై కూడా లాభాలు ఉండవు అనేది ఆర్థికవేత్తలు అంటున్నారు.

**స్వావలంబనే పరిష్కారం?**

స్వదేశీ నినాదంతో విదేశీ విధానాలు అనుసరించడం, ప్రభుత్వ వ్యవస్థల స్థానంలో ప్రైవేట్, కార్పొరేట్ వ్యవస్థలను ప్రవేశపెట్టడం మూడవ ప్రపంచ దేశాలు, సోషలిస్టు దేశాలతో సంబంధాల స్థానంలో అమెరికా లాంటి సామ్రాజ్యవాద దేశాలతో సంబందాలు, ఉత్పత్తి చేసి ఎగుమతుల స్థానంలో దిగుమతులు పెంచడమే రూపాయి పతనానికి, ఆర్థిక వ్యవస్థ దివాలాకు కారణాలు.

ఇప్పటికైనా దేశీయంగా స్వావలంబన సాధించే విధంగా చర్యలు తీసుకుంటే, ఉత్పత్తిని పెంచి ఉపాధి అవకాశాలు పెంచితే, ప్రజల వద్ద ఉన్న పెట్టుబడులను పొదుపు మార్గాల ద్వారా ఉపయోగించుకుంటే రూపాయి పతనం ఆగుతుంది. ప్రభుత్వ రంగాన్ని మరింత పటిష్టపరిచే విధానాలే భారత ఆర్థిక వ్యవస్థకు రక్షణ కవచంగా ఉంటాయి. లేకపోతే త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ దివాలా ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది.

# హమ్మయ్య - హామీ ఫలించింది

సుదీర్ఘ నిరీక్షణ తరువాత ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలలో ఒకదానికి పరిష్కారం దొరికింది. జిఓ ఎంఎస్ నం.140 తేది.27.06.2018 ద్వారా హామీ పత్రాల ఉపాధ్యాయుల వేతన వ్యత్యాసాన్ని సవరించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

పాలకుల అనాలోచిత, అసంబద్ధ నిర్ణయాలవల్ల ప్రజలు / ఉద్యోగులు ఎలా నష్టపోతారనేదానికి హామీ పత్రాల ఉపాధ్యాయుల సమస్య ఒక చక్కని ఉదాహరణ. తగినన్ని ఖాళీలు లేకుండానే 2009 అసెంబ్లీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఒక భారీ ఉపాధ్యాయ నియామక ప్రక్రియను రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 2008 డిసెంబర్‌లో చేపట్టింది. మొత్తం 52,846 ఖాళీలు ప్రకటించగా డిఇడి – బిఇడి సమస్యలు, కోర్టు సమస్యలు తదితర అంశాల కారణంగా ప్రకటించిన ఖాళీలు భర్తీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. 30,704 ఎస్‌జిటి ఖాళీలు ప్రకటించగా 21,330 మాత్రమే భర్తీ చేయగలిగారు. అలాగే 12,252 స్కూల్ అసిస్టెంట్లకు గాను 11వేల ఖాళీలు మాత్రమే భర్తీ అయ్యాయి. 2009లో పెద్దఎత్తున ప్రమోషన్లు లభించిన కారణంగా ఏర్పడిన ఖాళీలలో మరొక 5000 ఎస్‌జిటిల ను నింపగలిగారు. చివరకు 4340 ఎస్‌జిటి, 1142 స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు భర్తీ చేయలేకపోయారు.



**కెఎస్ఎస్ ప్రసాద్**
**UTFరాష్ట్ర గౌరవాధ్యక్షులు**

ప్రభుత్వానికి ఏర్పడిన సంకట పరిస్థితి నుండి బయటపడేందుకు, ప్రభుత్వ ప్రతిష్ట కాపాడుకునేందుకు మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు పేరుతో జిఓ ఎంఎస్ నం.62; తేది.29.10. 2010 ద్వారా అర్హులైన వారందరినీ తదుపరి ఏర్పడే ఖాళీలలో భర్తీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ విధమైన నియామక ప్రక్రియ డిఎస్‌సి–2012 జరిగేవరకు కొనసాగింది.

యుటియఫ్ చేసిన అజరామరమైన పోరాటాల ఫలితంగా అప్రెంటీస్ సర్వీస్‌ను ప్రభుత్వం రద్దుచేసింది. అంతేకాదు అప్రెంటీస్ సర్వీస్‌కు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రకటించింది. కాని అప్రెంటీస్ సర్వీస్ రద్దు ప్రకటనకు ముందే 2008 డిఎస్‌సి ప్రక్రియ ప్రారంభమైనందున ఈ ఫలితాన్ని 2008 డిఎస్‌సి వారికి వర్తింప జేయడానికి నిరాకరించారు. ఫలితంగా 2008 డిఎస్‌సి వారు రెండు సంవత్సరాల అప్రెంటీస్ సర్వీస్ పూర్తి చేయవలసి వచ్చింది. అంతేకాదు 2015 పిఆర్‌సిలో కూడా నష్టపోవాల్సి వచ్చింది. ముఖ్యంగా 01.07.2011 తర్వాత నియమితులైన వారు 2015 పిఆర్‌సి అమలు తేది.01.07.2013 తర్వాత రెగ్యులర్ స్కేలులోకి వచ్చారు. వీరికి ఫిట్‌మెంట్ బెనిఫిట్ కలవకపోవడంతో మినిమం స్కేలులో పెట్టబడ్డారు. తరువాత రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చినా డిఎస్‌సి–2012లో నియామకం పొందినవారికంటే తక్కువ వేతనం పొందవలసి వచ్చింది.

| ఎస్‌జిటిలు | | | స్కూల్ అసిస్టెంట్లు | | |
|---|---|---|---|---|---|
| | 2008 డిఎస్‌సి | 2012 డిఎస్‌సి | | 2008 డిఎస్‌సి | 2012 డిఎస్‌సి |
| సర్వీసులో చేరిన తేదీ. | 01.10.2018 | 28.12.2012 | సర్వీసులో చేరిన తేది | 05.07.2011 | 28.12.2012 |
| రెగ్యులర్ స్కేలు పొందిన తేది. | 01.10.2013 | 28.12.2012 | రెగ్యులర్ స్కేలు పొందిన తేదీ | 05.07.2013 | 28.12.2012 |
| వేతన స్థిరీకరణ | రూ. 22460 (2 నోషనల్ ఇంక్రిమెంట్లతో) | రూ. 23100 | వేతన స్థిరీకరణ | రూ. 30580 (2 నోషనల్ ఇంక్రిమెంట్లతో) | రూ. 31460 |

నూతన పిఆర్‌సిలో ఏర్పడిన వేతన సమస్యను పరిష్కరించాలని యుటియఫ్ అనేకమార్లు ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ & అకౌంట్సు వారికి ప్రాతినిధ్యాలు చేసింది. సమస్య పరిష్కారానికి ఆర్థిక శాఖతో సంప్రదించేందుకు విద్యాశాఖకు నాలుగు రకాల ప్రతిపాదనలు చేసింది.

1. 2008 డిఎస్‌సి ఉపాధ్యాయులకు అప్రెంటీస్ రద్దు చేసి రెగ్యులర్ స్కేలులో నోషనల్ ఫిక్సేషన్‌కు అనుమతించాలి.
2. అప్రెంటీస్ సర్వీసు మొదటి సంవత్సరం పూర్తి చేసిన రోజున నోషనల్ ఇంక్రిమెంట్‌తో 01.07.2013 నాడు ఫిక్సేషన్‌కు అనుమతి ఇవ్వాలి.
3. ఫండమెంటల్ రూలు 27 నిబంధననుసరించి ప్రేమెచ్యుర్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి వేతన వ్యత్యాసం సరిచేయాలి.
4. 10వ పిఆర్‌సిలో వీరికి ఇంక్రిమెంట్ తేదీకి ఆప్షన్ సౌకర్యం కల్పించాలి.

వీటిలో కొన్నింటితో ఏకీభవిస్తూ విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాలేదు. దీనిపై కొందరు కోర్టునాశ్రయించగా కోర్టు వారికి అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చినా ప్రభుత్వం పట్టనట్లే వ్యవహరించింది. అయితే సమస్య పరిష్కారం కోసం యుటియఫ్ పట్టినపట్టు విడవకుండా పోరాడింది. స్వతంత్రంగాను; జెఏసి, ఫ్యాప్టోలతో ప్రభుత్వంతోను, ఆర్థిక శాఖతోను జరిపిన చర్చలలోను సమస్య పరిష్కారానికై యుటియఫ్ చేసిన కృషి ఫలితంగా ఎట్టకేలకు సమస్య పరిష్కారమైంది.

01.07.2011 తర్వాత నియామకమైన డిఎస్‌సి 2008 ఉపాధ్యాయులకు వారి అప్రెంటీస్ కాలానికి 2010 పిఆర్‌సిలో నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి, 2015 పిఆర్‌సిలో వారి వేతనాన్ని ఫిక్స్ చేయాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

ఉదా : ఒక ఉపాధ్యాయుడు 04.08.2011న సర్వీసులో చేరాడనుకుందాం. అప్రెంటీస్ పీరియడ్ 04.08.2013 నాటికి పూర్తయినందున ఆయన వేతనాన్ని ఆర్‌పిఎస్–2015లో స్కేలు మినిమం వద్ద ఫిక్స్ చేసి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చారు. కాని ఇప్పుడు ఆయన వేతనాన్ని 2010 పిఆర్‌సిలో 2 నోషనల్ ఇంక్రిమెంట్లు కలిపి ఫిక్స్‌చేసిన తర్వాతనే 2015 పిఆర్‌సిలో వేతన స్థిరీకరణ చెయ్యాలి.

# జులై 11న ఫ్యాప్టో భారీ ర్యాలీ - మహాధర్నా

పాఠశాల విద్యలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్న విద్యారంగ–ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఫ్యాప్టో ప్రత్యక్ష కార్యాచరణకు నిర్ణయించింది. ఉపాధ్యాయులకు సంబంధించిన డిమాండ్లపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఫ్యాప్టో 27.06.2018న విజయవాడలో సమావేశమై ఈ క్రింది డిమాండ్ల సాధనకై తప్పనిసరి పరిస్థితుల్లో **జులై 11న మహాధర్నా - అప్పటికి పరిష్కరించని పక్షంలో జులై 17 నుండి విజయవాడలో నిరవధిక నిరహారదీక్షలు చేపడుచున్నట్లు ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చినవి.**

**ముఖ్యమైన సమస్యలు :**

1. ఎ) రూ. 398/–లతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి.
   బి) 1991 నుండి నియమించబడిన స్పెషల్ టీచర్ల సర్వీస్‌ను ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌కు కలపాలి.
2. ఏకీకృత సర్వీస్‌రూల్స్ అమలుకు ఆటంకం వున్నందున అడ్‌హాక్ రూల్స్ రూపొందించి పాత విధానంలో వెంటనే అన్ని కేడర్ల పదోన్నతులు చేపట్టాలి.
3. అంతర్‌జిల్లా బదిలీలను కాలాయాపన చేయకుండా వెంటనే పూర్తి చేయాలి.
4. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు డిడిఓ అధికారాలను కొనసాగించాలి.
5. పండిట్, పిఇటి పోస్టులన్నింటిని అప్‌గ్రేడ్ చేయాలి. అప్‌గ్రేడ్ చేసిన పిఇటి, పండిట్ పోస్టులన్నింటిని వందశాతం పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి.
6. ఎ) డిఎస్‌సి–2018 ద్వారా ఖాళీగా వున్న 23వేల పోస్టులను భర్తీ చేయాలి.
   బి) ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, అన్ని ఖాళీ పోస్టులను డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలి.
8. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, సైకిళ్ళను విద్యార్థులకు వెంటనే అందజేయాలి.
9. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు కేటాయించరాదు.
10. 22.03.2018న మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి ఫ్యాప్టోతో చర్చించి చేసిన ఒప్పందాలపై ఉత్తర్వులు జారీ చేయాలి.

| | SGT | | SA | |
|---|---|---|---|---|
| | Existing Pay | Revised Pay | Existing Pay | Revised Pay |
| 04.08.2013 న | | | | |
| RPS,2010లో | 11530 | 11530 | 15700 | 15700 |
| RSP,2015 లో | 22460 | 24440 | 30580 | 33220 |
| 01.08.2014 | 23100 | 25140 | 31460 | 34170 |
| 01.08.2015 | 23740 | 25840 | 32340 | 35120 |
| 01.08.2016 | 24440 | 26600 | 33220 | 36070 |
| 01.08.2017 | 25140 | 27360 | 34170 | 37100 |
| 01.08.2018 | 25840 | 28120 | 35120 | 38130 |

పై విధంగా వేతన స్థిరీకరణ చేసినప్పుడు 2015 పిఆర్‌సి నిబంధనలననుసరించి 01.06.2014వరకు రావల్సిన అరియరు నోషనల్‌గాను, 02.06.2014 నుండి 31.03.2015 వరకు పిఎఫ్‌కు, 01.04.2015 నుండి నగదు రూపంలోను చెల్లించవలసి వుంటుంది. ప్రభుత్వ పిఆర్‌సి అరియర్లు ఉద్యోగులకు చెల్లించేందుకు అంగీకరించినందున 2018 సెప్టెంబర్ నుండి నవంబర్ వరకు చెల్లించే మొత్తాలలో ఈ అరియర్లు కూడా కలుపుకొని చూడాలి.

మిత్రులారా!

గమనిస్తే ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఎన్నికలు వచ్చినప్పుడే ప్రభుత్వాలకు గుర్తు వస్తున్నాయి. ఒక ఎన్నికల సందర్భంగా నియామకాలలో ఏర్పడిన సమస్య దాదాపు దశాబ్దం తరువాత మరో ఎన్నికల సందర్భంలోనే పరిష్కారం కావడం గమనార్హం.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పేరుతో ఇంతకాలం ఉద్యోగుల సమస్యలు వాయిదా వేస్తూ వచ్చిన ప్రభుత్వం ఎన్నికల కాలం సమీపించగానే ఒక్కొక్క సమస్య పరిష్కరిస్తూ వస్తుంది. పిఆర్‌సి అరియర్ల చెల్లింపు, పిఆర్‌సి కమిటీ నియామకం, స్థానిక సంస్థలు ఎయిడెడ్ వారికి అర్ధజీతపు సెలవు నగదుగా చెల్లింపు ఇప్పటికే పరిష్కారం కాగా, ఇప్పుడు హామీ పత్రాల వారి వంతు వచ్చింది. ఇంకా రూ.398/– స్పెషల్ టీచర్ల నోషనల్ఇంక్రిమెంట్లతోబాటు 1990–92 మధ్య నియమితులైన వారి సర్వీసు పెన్షన్‌కు, ఆటోమాటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌కు సర్వీసురూల్సు, పండిట్–పిఇటి అప్‌గ్రేడేషన్, ప్రధానోపాధ్యాయుల డ్రాయింగ్ పవర్ కొనసాగింపు, ఎస్‌సి,ఎస్‌టి టీచర్ల అన్‌ట్రైన్డ్ సర్వీస్ ఏఏఎస్, పెన్షన్‌కు లెక్కింపు, 50 సం॥ల వయస్సు నిండిన వారికి 24 సం॥ల స్కేలు మంజూరులో డిపార్టుమెంట్ టెస్టులనుండి మినహాయింపు వంటి సమస్యలు కూడా పరిష్కారం కావాలి. అన్నిటికీ మించి సిపిఎస్ రద్దు చేసి పాతపెన్షన్ విధానం కొనసాగింపు సాధించాలి. ఈ సమస్యలన్నీ పరిష్కారమయ్యే వరకు ఎత్తిన పిడికిలి దించకుండా ప్రతీ ఒక్కరూ పోరాడాలి.

**"పోరాడండి! ఇంకా పోరాడండి!! పోరాడితే పోయేదేమీలేదు - బానిస సంకెళ్ళు తప్ప"**

## పిఆర్‌సి బకాయిలు విడుదల

ఎట్టకేలకు నాలుగు సంవత్సరాల తర్వాత 10వ పిఆర్‌సికి చెందిన 10 నెలల బకాయిల చెల్లింపుకు అనుమతిస్తూ ప్రభుత్వం జిఓ నం.98 ఆర్థిక; తేది.26.06.2018 ద్వారా ఉత్తర్వులు విడుదల చేసింది.

ఈ ఉత్తర్వుల ప్రకారం 2–6–2014 నుండి 31.3.2015 వరకు పెండింగ్‌లో వున్న బకాయిలకు మోక్షం లభించింది. 2015 ఫిబ్రవరి మాసం వరకు 9 నెలల బకాయిలను పిఎఫ్‌లలో జమ చేస్తారు. మార్చి 2015 మాసపు బకాయిలను నవంబరు నెలలో చెల్లిస్తారు. 31.3.2019లోపు ఉద్యోగ విరమణ చేసేవారికి బకాయిలు మొత్తం నవంబరు మాసంలో నగదుగా చెల్లిస్తారు. సిపిఎస్ ఉద్యోగులకు 10 శాతం బకాయిలను, ప్రభుత్వ వాటాతో కలిపి జులై 2018 మాసంలో ప్రాన్ ఖాతాలకు జమ చేస్తారు. మిగిలిన 90 శాతం బకాయిలను 3 విడతలుగా సెప్టెంబరు 1న, అక్టోబర్ 1న, నవంబర్ 1వ తేదీన చెల్లిస్తారు.

పెన్షనర్లకు సంబంధించి 10 నెలల బకాయిలను 3 విడతలుగా నగదుగా చెల్లిస్తారు. సెప్టెంబర్ 1, అక్టోబర్ 1, నవంబర్ 1వ తేదీలలో చెల్లిస్తారు.

# ఉన్నత విద్యారంగ పరిణామాలు



కె.ఎస్.లక్ష్మణరావు
మాజీ శాసనమండలి సభ్యులు

విద్య అంతరార్థం ఏమిటి? అనే చర్చ సుదీర్ఘకాలంగా జరుగుతూనే ఉంది. భారత దేశం విషయంలో వలసపాలన కాలంలో విద్యా వ్యవస్థలో మానవీయ, సామాజిక, శాస్త్రాలకు ప్రాధాన్యం ఉండేది. కొంతకాలం భౌతిక, జీవశాస్త్రాల ప్రాముఖ్యత కొనసాగింది. ఈనాడు సాంకేతిక/వృత్తివిద్య/వ్యాపార నిర్వహణ శాస్త్రాలకు ప్రాముఖ్యత ఏర్పడింది. విద్య సమాజ అవసరాలను తక్షణం తీర్చేవిధంగా ఉండాలని అంగీకరిస్తూ ఈనాడు నైపుణ్య అభివృద్ధి, ఉపాధి అంశాలపై విస్తృతంగా చర్చి స్తున్నారు. అయితే మానవ సమాజంలోని విలువలు, మానవ నాగరికత, సామాజిక సంబంధాలు మొదలగు వాటిపట్ల మనిషికి అవగాహన అవసరం. మానవులు ఉత్త సాంకేతిక నిపుణులు, వస్తువుల ఉత్పత్తిదార్లు మాత్రమే కాదు. వారు చరిత్రను సృష్టించే సామాజిక - చారిత్రక జీవులు కూడా. సాంకేతిక విద్యపట్ల నేటి వ్యామోహం స్వల్పకాల పరిధిలో ఉపయుక్తమైనప్పటికీ, దీర్ఘ కాలంలో మొత్తం మానవాళి నష్టపోయే అవకాశం ఉంది. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో సాంకేతిక విద్య, విద్యార్థుల ప్రథమ ప్రాధాన్యంగా మారింది. ప్రతి వ్యక్తి కంప్యూటర్ నిపుణుడు గాని, వ్యాపార నిర్వహణ శాస్త్ర ప్రముఖుడు గాని అవ్వాలని కోరుకుంటే చరిత్ర, సాహిత్యం, తత్వశాస్త్రం, ప్రకృతి శాస్త్రాల ప్రాధాన్యత లేని ప్రపంచాన్ని ఊహించడానికే భయమేస్తుంది. మేరీషెల్లీ రచించిన ఫ్రాంకెన్‌స్టీన్ నవలలో మనిషి సృష్టించిన జీవి ఎదురు తిరిగి తనను సృష్టించిన మనిషినే కబళించడం సాంకేతిక అభివృద్ధిలోని రెండవ కోణాన్ని తెలుపుతుంది. ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ ఒక సందర్భంలో మనిషి సృష్టించిన సాంకేతికత మనిషి నియంత్రణను దాటిపోవడం తాను ఊహించే భయానక స్థితి అని చెప్పారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వాలు వివిధ శాస్త్రాలకు సంబంధించిన రంగాల్లో ఉపాధిని పెంచడం ద్వారా మానవ ప్రగతికి అవసరమైన ఏ విజ్ఞాన రంగమూ కుంటుపడకుండా చూడాలి.

**ఆర్థిక సంస్కరణలు - విద్యారంగం**


1991లో పాతికేళ్ల కిందట భారత దేశంలో ఆర్థిక సంస్క రణలు ప్రారంభమై సరళీకరణ - ప్రైవేటీకరణ - ప్రపంచీకరణను ప్రోత్సహించాయి. ప్రైవేటీ కరణ ప్రభావం విద్యారంగంపై కూడా ఉంది. దేశవ్యాప్తంగా గత 25 ఏళ్లలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు పెరిగాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో 40శాతం విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లోనే చదువుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో 366 ఇంజనీరింగ్ కాలేజీలు, మూడు ప్రైవేటు యూనివర్శిటీలు, 1174 డిగ్రీ కాలేజీలు, 320 ఎంబిఏ, ఎంసిఏ కాలేజీలు, 120 బి.ఫార్మసీ కాలేజీలు ఏర్పడి కొనసాగుతున్నాయి. త్వరలో పెద్ద సంఖ్యలో ప్రైవేట్ యూనివర్శిటీలను ఏర్పాటు చేయనున్నారు. విట్, అమృత, లౌలీ ప్రొఫెషనల్ మొదలగు ప్రైవేట్ యూనివర్శి టీలను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం ప్రైవేట్ సంస్థల్లో ఫీజుల విషయంలో, అడ్మిషన్లలో సామాజిక న్యాయం లోపించింది. వీటిల్లో కేవలం సేవా రంగానికి సంబంధించిన సాంకేతిక కోర్సులనే ప్రవేశ పెడుతున్నారు.

**విద్యారంగ విస్తరణ - నాణ్యత**

గత 25 యేళ్లలో దేశంలో విద్యారంగం విస్తరించింది. ముఖ్యంగా ప్రైవేట్ విద్యా సంస్థలు పెద్ద సంఖ్యలో ఏర్పడ్డాయి. 2014-15 నాటికి దేశంలో 757 యూనివర్శిటీలు, 38వేల కాలేజీలు, 11వేల ఇతర విద్యాసంస్థలు ఏర్పడ్డాయి. వీటిలో 3.33 కోట్లమంది విద్యార్థులు చదువుతున్నారు. ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (జిఇఆర్) 23.6 శాతం ఉంది. అయితే స్థూల నమోదు నిష్పత్తి దళితుల్లో 18.5 శాతం, గిరిజనుల్లో 13.3 శాతం మాత్రమే ఉంది. ఉన్నత విద్యలో సామాజిక అసమానతలను సరిదిద్దాల్సిఉంది. అయితే ప్రైవేట్ రంగంలో స్థాపించిన విద్యాలయాలపై సరైన నియంత్రణ లేనందున నాణ్యత లోపించింది. ఉన్నత విద్యలో విస్తరణ - నాణ్యత - సామాజిక న్యాయం మధ్య సమతుల్యత ఉండాలని జాతీయ విద్యా విధానం ముసాయిదా ఆకాక్షించింది.

**ప్రభుత్వ విద్యా సంస్థలపై నిర్లక్ష్యం**

ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ప్రభుత్వ విద్య, ప్రభుత్వ విద్యా సంస్థల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని యూనివర్శిటీల్లో యేళ్ల తరబడి అధ్యాపక పోస్టులను భర్తీ చేయనందున దాదాపు 1700 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో కాంట్రాక్ట్, గెస్ట్ అధ్యాపకులను నియమిస్తున్నారు. ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో 15 యేళ్లుగా పోస్టులు భర్తీ చేయనందున కాలేజీలు క్షీణిం చాయి. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజీల్లో 2000వ సంవత్సరం నుండి కాంట్రాక్ట్ విధానం ప్రవేశపెట్టారు. ప్రభుత్వ ఉన్నత విద్యాలయాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల నిధులిచ్చి సరిపెడుతున్నాయేగాని కీలకమైన అధ్యాపక పోస్టుల భర్తీ విషయంలో శ్రద్ధ చూవడం లేదు.




**జాతీయ విద్యా విధానం ముసాయిదా - 2016**

కేంద్ర ప్రభుత్వ మానవవనరుల శాఖ విడుదల చేసిన ముసాయిదాలో పాఠశాల విద్యకు సంబంధించి 20 అంశాలు, ఉన్నత విద్యకు సంబందించి 13 అంశాలపై చర్చకు పెట్టారు. ఉన్నత విద్యకు సంబంధించి ముఖ్యమైన అంశాలు.

1. స్థూల జాతీయోత్పత్తిలో (జిడిపి) విద్యకు ప్రస్తుతం కేటాయిస్తున్న నిధులను 3.3శాతం నుండి 6 శాతానికి పెంచాలి.
2. విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలను పెంచాలి.
3. రెగ్యులేటరీ యంత్రాంగాన్ని పటిష్టపర్చాలి.
4. ఇండియన్ ఎడ్యుకేషనల్ సర్వీసును ఏర్పాటు చేయాలి.
5. విద్యారంగ నిపుణులతో విద్యారంగ కమీషన్ ఏర్పాటు చేయాలి.
6. సెంట్రల్ ఎడ్యుకేషనల్ స్టాటిస్టికల్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలి.

# ఏజెన్సీలో పనిచేస్తున్న మైదానప్రాంత ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరుతూ నిరాహారదీక్షలు




డిఎస్‌సి–2014 ద్వారా ఎంపికైన మైదానప్రాంత ఉపాధ్యాయులలో 246మందిని సర్‌ప్లస్ పేరుతో డిఇఓ పూల్‌నందుంచి జిల్లాలోని ఏజెన్సీ మండలాలలో ముఖ్యంగా పోలవరం విలీన మండలాలలో తాత్కాలిక పద్ధతిపై నియమించి దాదాపుగా రెండు సంవత్సరముల కాలం గడిచిపోయింది.

2017 సం॥లో జరిగిన రేషనలైజేషన్‌లో తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కడా సర్‌ప్లస్ పోస్టులు లేవు. సదరు 246 మంది ఉపా ధ్యాయులు కూడా బదిలీలలో వారికి కావలసిన పాఠశాలలు కోరుకున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న వారిలో సగంమందిని అలాగే రిలీవర్ వచ్చిన చోట ఉపాధ్యాయులను రిలీవ్ చేయమని బదిలీ ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నా వారిని రిలీవ్ చేయకుండా ప్రభుత్వ ఉత్తర్వులను అపహాస్యం చేశారు.

గత రెండు సంవత్సరాలుగా యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ జిల్లాలోని మండల / పట్టణ / నగర శాఖలు ఈ డిమాండ్ల సాధనకై వినతులు, ప్రాతినిధ్యాలు, ర్యాలీలు, మానవహారాలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు, వంటావార్పులు, ధర్నాలు, ముట్టడులు నిర్వహించారు. అయినా అధికారుల తీరులో మార్పులేదు. జిల్లా విద్యాశాఖ సమస్య పరిష్కారానికి కనీస చొరవ చూపలేదు. పైపెచ్చు పిడిఎఫ్ మరియు యుటియఫ్ రాష్ట్ర కమిటీ ప్రాతినిధ్యంతో సాక్షాత్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ వారు రిలీవ్ చేయమని ఇచ్చిన ఆదేశాలను సైతం విద్యాశాఖాధికారులు బేఖాతరు చేసి బుట్టదాఖలు చేశారు.

జిల్లా కలెక్టర్ వారు స్పెషల్ డిఎస్‌సి నిర్వహించడానికి నోటిఫికేషన్ ఇవ్వాలని, ఈలోపుగా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల మంజూరుకు విద్యాశాఖాధికారులు చొరవ చూపాలని, ఇదే సందర్భంలో బదిలీ ఉత్తర్వులననుసరించి అర్హతలున్నవారిని రిలీవ్ చేయాలని కోరుతూ యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ జూన్ 18వ తేదీ నుండి జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలు నిర్వహిస్తోంది.


## ఐక్యఉపాధ్యాయ ప్రకటనల రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - ` | 30,000/- |
| 2వ కవర్ పేజీ (కలర్) | - ` | 20,000/- |
| 3వ కవర్ పేజీ (కలర్) | - ` | 20,000/- |
| లోపలి పేజ (బ్లాక్ & వైట్) ఆప్షనల్ | - ` | 11,000/- |

## ఐక్యఉపాధ్యాయ చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - ` | 150/- |
| అర్థ దశాబ్ది చందా | - ` | 650/- |
| దశాబ్ది చందా | - ` | 1250/- |


## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండ టం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు.

**సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

### అంతర్‌జిల్లా బదిలీలు అమలు చేయాలి

2018-19 విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులకు అంతర్ జిల్లా బదిలీలకు మాత్రమే అవకాశం ఇచ్చారు. రాష్ట్రంలో 503 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. జూన్ 4 తర్వాత బదిలీలపై బాన్ వస్తున్నప్పటికి అధికారుల అలసత్వం వల్ల తీవ్ర జాప్యం జరుగుతోంది. పాఠశాలలు ప్రారంభించినా ఉత్తర్వులు అందలేదు. వెంటనే తగు చర్యలు తీసుకుని అంతర్‌జిల్లా బదిలీల ఉత్తర్వులు ఇవ్వాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది. జిఏడితో చర్చించి త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

### నెలవారీ ప్రమోషన్స్ ఇవ్వాలి

ఉమ్మడి సర్వీస్‌రూల్స్ ఉత్తర్వులు 72,73,74పై కోర్టు ఆంక్షలు ఉన్నందున గత సంవత్సరం ఆగస్టు నుండి ప్రమోషన్స్ నిలిచి పోయాయి. కోర్టు కేసు ఆలస్యం అవుతున్న దశలో అడహాక్ రూల్స్ పాత పద్ధతిలో ప్రమోషన్స్ ఇవ్వాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కి ప్రాతినిధ్యం చేయడమైనది. న్యాయశాఖ సూచనలు తీసుకొని త్వరలో ప్రమోషన్స్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### అప్‌గ్రేడ్ అయిన పాఠశాలలకు ఒకేసారి అనుమతి

గత విద్యా సంవత్సరంలో రేషనలైజేషన్ సందర్భంగా జిఓ 29 ప్రకారం విద్యార్థుల సంఖ్య ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయుటకు ఆదేశాలు ఇచ్చారు. ఆయా పాఠశాలల్లో 8,9 తరగతులు ప్రారంభించారు. కాని 9,10 తరగతులకు మరల ప్రత్యేకంగా ప్రపోజల్స్ పంపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రపోజల్స్ పంపినా సకాలంలో అనుమతి రాకపోవడంతో విద్యార్థుల పరిస్థితి గందరగోళంలో పడింది. కావున అప్‌గ్రేడ్ అయిన అన్ని ఉన్నత పాఠశాలల్లో 9,10 తరగతులు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని విద్యాశాఖ కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది. వెంటనే ఉత్తర్వులు ఇచ్చేందుకు అంగీకరించారు. ఫైలు మంత్రి అనుమతికోసం వెళ్ళింది. త్వరలో ఉత్తర్వులు రానున్నాయి.

### ప్రధానోపాధ్యాయులు డిడిఓలుగా కొనసాగించాలి

అనేక పోరాటాల అనంతరం జిఓ నం.40, తేది.07.05.2002 ద్వారా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల గెజిటెడ్ హోదాతో పాటు డ్రాయింగ్ పవర్ సాధించుకున్నాం. ఆర్థిక వ్యవహారాల చెల్లింపుల్లో సౌలభ్యంకోసం డిడిఓ అధికారం తొలగించాలని ఆర్థిక శాఖ కోరిన వెంటనే కమీషనర్ 4633 మంది ఉన్న డిడిఓ లను 666కు తగ్గిస్తూ ప్రతిపాదనలు పంపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు డిడిఓ పవర్ కొనసాగించాలని ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్‌లకు ప్రాతినిధ్యం చేయగా సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం ఉన్నట్లుగానే ప్రధానోపాధ్యాయులు అధికారాలు కొనసాగించేందుకు అంగీకరించారు.

### అంతర్‌రాష్ట్ర బదిలీలు అనుమతించాలి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 20% మెరిట్ కోటాలో ఎంపిక కాబడి తెలంగాణా జిల్లాల్లో పనిచేస్తున్న సుమారు 426మందికి ఆంధ్ర ప్రదేశ్‌లో పనిచేయుటకు అవకాశం కల్పిస్తూ బదిలీలకు అనుమతించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్ మరియు విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావుకి ప్రాతినిధ్యం చేయడవమైనది.

ఉమ్మడి రాష్ట్రంలో అంతర్‌జిల్లా బదిలీలకు అవకాశం ఉండేది. అప్రజాస్వామికంగా రాష్ట్ర విభజన జరగడంతో స్వంత జిల్లాకు వచ్చే పరిస్థితి లేదు. అందువలన ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రెండు రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒకసారి బదిలీకి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతివ్వాలని కోరడమైనది.

### స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి


పి.బాబురెడ్డి

1983-84 నుండి రూ.398/- వేతనంతో నియమించబడిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, 1990 తర్వాత చేరిన స్పెషల్ టీచర్లకు ఆ సర్వీసు కాలాన్ని ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ పథకానికి లెక్కించాలని ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడుకి యుటియఫ్ పిడిఎఫ్ ఎమ్మెల్సీల బృందం ప్రాతినిధ్యం చేయడమైనది. విద్యాశాఖ నుండి ప్రతిపాదనలు అందిన వెంటనే పరిశీలించి తగు ఉత్తర్వులు ఇస్తామని హామీ ఇచ్చారు.

### 2008 హామీపత్రాల ఉపాధ్యాయుల వేతన సవరణ ఉత్తర్వుల ఇవ్వాలి

2008 డిఎస్‌సి ద్వారా నియమించబడిన (హామీపత్రాల) ఉపా ధ్యాయుల 10వ పిఆర్‌సిలో జరిగిన లోపాలు సమీక్షించి వేతన సవరణ చేయాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఆర్థిక శాఖమంత్రి యనమల రామకృష్ణుడుకి ప్రాతినిధ్యం చేయడమైనది. ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి మరియు విద్యాశాఖ కార్యదర్శులను 2015 నుండి ఎప్పటికప్పుడు ప్రాతినిధ్యం చేయడం వలన, అనేక పోరాటాలు చేపట్టిన ఫలితంగా 2008 హామీపత్రాల ఉపాధ్యాయుల వేతన సవరణ ఉత్తర్వులు వెలువడ్డాయి.

### మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలి

రెండు దశాబ్దాల తర్వాత మున్సిపల్ శాఖలో ఉపాధ్యాయులకు అంతర్‌జిల్లా, అంతర్ మేనేజిమెంట్, రిక్వెస్టు బదిలీలకు అవకాశం కల్పిస్తూ 506,507 ఉత్తర్వులు ఇచ్చారు. బదిలీల షెడ్యూలు ప్రకటించినప్పటికి అమలు కాలేదు. 506 ఉత్తర్వుల ప్రకారం దరఖాస్తు చేసిన వారిలో 233 బదిలీలు జిల్లా పరిధిలో మున్సిపాలిటీలలో జరిగాయి. 317 బదిలీలు అంతర్‌జిల్లా, అంతర్ యాజమాన్య బదిలీల ప్రపోజల్స్ జిఏడికి పంపి వెంటనే బదిలీ ఉత్తర్వులు ఇవ్వాలని, 507 ఉత్తర్వుల ప్రకారం మున్సిపల్ పరిధిలో రిక్వెస్టు బదిలీలు అమలు చేయాలని, అందుకు ప్రభుత్వ అనుమతితోపాటు 2 సం॥ల సర్వీసు పూర్తి అయినవారికి బదిలీల్లో అవకాశం కల్పించాలని ప్రపోజల్స్ వెళ్ళాయి. బదిలీల తర్వాత ప్రమోషన్స్ కూడా ఇవ్వాలని మున్సిపల్ డైరెక్టర్ మరియు ముఖ్యకార్యదర్శి కరికాలవలవన్ ని కలిసి ప్రాతినిధ్యం చేయడమైనది.

### తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యాయులను రిలీవ్ చేయుట గురించి

గత సంవత్సరం బదిలీల్లో ఉత్తర్వులు ఉన్నప్పటికి రిలీవర్ లేరనే కారణంగా తూర్పుగోదావరి జిల్లా ముంపు మండలాల్లోని ఉపాధ్యాయులను రిలీవ్ చేయడం లేదని, ప్రత్యామ్నాయం చూపి వారిని వెంటనే రిలీవ్ చేయాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది. విద్యాశాఖ కార్యదర్శి వెంటనే స్పందించి గతంలో ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రిలీవ్ చేయాలని డిఇఓని ఆదేశించారు.

### ఏలూరు కార్పొరేషన్‌లో అక్రమ డెప్యుటేషన్స్ రద్దు చేయాలి

ఏలూరు కార్పొరేషన్‌లో అక్రమ డెప్యుటేషన్‌పై విచారణ జరిపి వెంటనే రద్దు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది. వెంటనే రిపోర్టు తెప్పించి తగిన చర్యలు తీసుకుంటామని, రిపోర్టు తెప్పించమని డైరెక్టర్‌కి ఆదేశాలు ఇవ్వడమైనది.

# మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు

**తూర్పుగోదావరి జిల్లా**

### జిల్లా కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన జిల్లా మధ్యంతర కౌన్సిల్




ఉపాధ్యాయులలో సంఘ చైతన్యాన్ని, ఆర్థిక చైతన్యాన్ని కలుగజేసే తరహాలో యుటియఫ్ సభ్యత్వ క్యాంపెయిన్ ఉండాలని యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు కార్యకర్తలకు సూచించారు. కేరళ తరహాలో సంఘ కార్యాలయానికి వచ్చి సభ్యత్వాన్ని స్వీకరించేలా ఉపాధ్యాయులలో చైతన్యాన్ని కలుగజేయాలని అన్నారు. సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి సభ్యత్వ నమోదు చేయగలిగిన శాఖలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జూన్ 10వ తేదీన జరిగిన మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో సంఘ కృషిని, ప్రాతినిధ్యాలను తెలియజేశారు. సిఎఫ్ఎంఎస్ సమస్యలను అధికమించడానికి చేసిన కృషిని వివరించారు. జులై 21వ తేదీ నుండి నిర్వహించే సిపిఎస్ జాతా వివరాలను తెలియజేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. నివేదికలపై హాజరైన మండల / పట్టణ శాఖల బాధ్యులు చర్చించి ఆమోదాన్ని తెలియజేశారు. కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందు ఎస్‌టిఎఫ్ఐ, పతాకాన్ని జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, యుటియఫ్ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు ఆవిష్కరించారు. మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో జిల్లా బాధ్యులు జోగా అప్పారావు, చక్రవర్తి, పెంకే వెంకటేశ్వరరావు, యస్.జ్యోతిబసు, ఇ.చైతన్యకిరణ్, నల్లి విశ్వనాథ్, ఎ.షరీఫ్, టి.వి.వాషింగ్టన్, యస్.యస్.వి.చలపతి, ఆర్.వి.రమణ మూర్తి, కె.వి.వి.నాగేశ్వరరావు, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, యం.వి.సాయిరామ్, యస్.సరోజినిదేవి, యస్.నాగేశ్వరరావు, యస్.వీరబాబు, కె.వి.ప్రసాద్‌బాబు, ఐ.ప్రసాదరావు, వి.వి.నరసారెడ్డి, బేతినీడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ జిల్లా**

### మండల మధ్యంతర కౌన్సిల్ సమావేశం

**గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు మండల మధ్యంతర కౌన్సిల్ సమావేశానికి మండల అధ్యక్షుడు టి.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా గౌరవాధ్యక్షుడు జి.రమేష్ సమావేశానికి హాజరై 2018–19 విద్యా సంవత్సర సభ్యత్వ క్యాంపెయిన్‌ను జులై 15లోగా పూర్తి చేయాలని, విధిగా ఆగస్టు 10న యుటియఫ్, ఆగస్టు 12న ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు జరపాలన్నారు. మండల ప్రధాన కార్యదర్శి కె.రత్నం కార్యదర్శి నివేదిక మరియు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. గుడ్లవల్లేరు మండల ఇన్‌చార్జ్ కె.యల్.శ్రీనాథ్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం యుటియఫ్ ఆది నుంచి పోరాటాలు చేస్తున్నది. ఇప్పుడు సిపిఎస్ రద్దు కోసం యుటియఫ్ పోరుయాత్ర జులై 21 నుండి ప్రారంభించి ఆగస్టు 5 వరకు జరుగుతుందన్నారు. మండల సిపిఎస్ సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.గోవర్ధన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు యల్.నరేంద్ర మరియు మండల యుటియఫ్ కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి యుటియఫ్ రాజీలేని పోరాటం



యుటియఫ్ గుంటూరు జిల్లాశాఖ మధ్యంతర కౌన్సిల్ సమావేశం అరండల్‌పేటలోని వైన్ డీలర్స్ కళ్యాణ మండలంలో జూన్ 11న జరిగింది. ముందుగా యుటియఫ్ సీనియర్ నాయకులు వి.విశ్వనాథం పతాకావిష్కరణ చేశారు. ముఖ్య అతిథిగా వచ్చిన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నా కనీస అవసరాలు కూడా తీర్చని పరిస్థితి ఉందని అన్నారు. ఈ రోజుకు కూడా పాఠ్యపుస్తకాలు ముద్రణ చేయడానికి టెండర్ పిలవకపోవడం, యూనిఫాం రెడీకాకపోవడం లాంటి

సమస్యలతో పాటు, మధ్యాహ్న భోజనం, సిసిఇకి సంబంధించి ఉన్న గందరగోళాన్ని తొలగించడంలాంటివి ఉన్నాయి. జిల్లా క్యాంపెయిన్ నెలరోజుల్లో పూర్తి చేయాలని, ఐక్య ఉపాధ్యాయ పత్రికల క్యాంపెయిన్ కూడా పూర్తి చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. శాసన మండలి సభ్యులు బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడం ద్వారా విద్య అందరికీ అందుతుందని, కార్పొరేట్ పాఠశాలల్లో చదివే పిల్లలు యంత్రాలుగా తయారు చేయబడుతున్నారని, లోకజ్ఞానం లేకుండా పోతుందని, విద్యను వ్యాపారం మార్చి పేదలకు అందని పరిస్థితులు సృష్టిస్తున్నారని శాసనమండలిలో పిడిఎఫ్‌గా అందరి సమస్యలపై మాట్లాడుతున్నామని చెప్పారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటియఫ్ ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా అకడమిక్‌గా విద్యా రంగంలో వస్తున్న మార్పులను, స్టడీ సర్కిల్స్ నిర్వహించడం ద్వారా తాజా అంశాలను అవగాహన కలిగించే ప్రయత్నం చేయడం లాంటిది జరుగుతుందని చెప్పారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు కార్యదర్శి నివేదికను, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. పద్మావతి, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వర రావు, ఆడిట్ కమిటీ మెంబర్ ఎన్.కుమార్‌రాజా, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, బి.ఆదిలక్ష్మీ, జి.విజయసారధి పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**

### సిపిఎస్ రద్దుకోసం పోరాటం ఉధృతం



కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సిపిఎస్) రద్దుకోసం యుటియఫ్ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని యుటియఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం హెచ్చరించింది. జూన్ 10 యుటియఫ్ ప్రకాశం జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం కందుకూరులోని కీర్తిశేషులు దాచూరి రామిరెడ్డి ప్రాంగణం (వెంగమాంబ ఫంక్షన్ హాలు) జిల్లా అధ్యక్షులు ఎస్.రవి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చేసిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి హాజరై మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోరుతూ అనేక పోరాటాలు చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. దీనిని రద్దు చేయకపోతే ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. యుజిసి నిధులు పోక, ఎన్‌సిఇఆర్‌టిని నిర్వీర్యం చేయడం, పూర్తిస్థాయిలో ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. డిఎస్‌సిని ఏపిపిఎస్‌సి నిర్వహిస్తుందని, ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. అధికార ప్రతిపక్ష పార్టీలు కార్పొరేట్ వైపు నడుస్తున్నాయన్నారు. 40వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే డిఎస్‌సి ద్వారా 10వేల పోస్టులు భర్తీ చేయడానికి ప్రకటన చేసిందన్నారు. యూనిఫైడ్ సర్వీస్‌రూల్స్ కోర్టు వివాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడానికి సరైన న్యాయవాదిని నియమించుకునే పరిస్థితుల్లో లేదన్నారు. 398 ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేయడానికి పోరాటాలు జరుగుతున్నాయన్నారు. పోరాటంచేసి అనేక హక్కులు సాధించు కున్నామని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి కృషి చేయాలని చెప్పారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభమవుతున్నా, ప్రభుత్వం ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, సైకిళ్ళు పాఠశాలలకు చేర్చలేదని చెప్పారు. 11వ పిఆర్‌సి కమిటీ కమీషనర్‌ని నియమించి ఆరె నెలల్లో రిపోర్టు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ& చేశారు. సిపిఎస్ రద్దుకై యుటియఫ్ జులై 20వ తేదీ నుండి శ్రీకాకుళం, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుండి బయల్దేరు జాతాలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి ఆగస్టు 5వ తేదీన విజయవాడలో బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. ఈ సభకు కేంద్ర నాయకత్వాన్ని కూడా ఆహ్వానిస్తామని చెప్పారు. సిపిఎస్ ఉద్యమం దేశవ్యాప్త ఉద్యమంగా మార్చి సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నం ప్రారంభిస్తామని బాబురెడ్డి చెప్పారు. సిపిఎస్ సమస్య పరిష్కారానికి అవసరమైతే సమ్మెకు కూడా పిలుపునిస్తామని అందుకు అందరం సిద్ధంగా వుండాలని చెప్పారు.

ఈ సమావేశంలో కుటుం సంక్షేమ పథకం నివేదికను కన్వీనర్ జె.కేశరాజు ప్రవేశపెట్టారు. సంతాప తీర్మానాన్ని జిల్లా సహాధ్యక్షులు ఓ.వీరారెడ్డి ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.రవి, పి.రమణారెడ్డి, యుటియఫ్ సీనియర్ నాయకులు టి.నారాయణరావు, ఎం.వెంకటేశ్వరరెడ్డి, డి.వెంకటసుబ్బయ్య, డి.రమణయ్య, బి.చెంచయ్య, ఎం.కోటేశ్వరరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు కె.వెంకటేశ్వర్లు, బి.సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.లెనిన, జిల్లాలోని అన్ని మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

### మధ్యంతర కౌన్సిల్ సమావేశం

జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య అధ్యక్షతన జూన్ 11న జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు నివేదిక ప్రవేశ పెట్టారు. ముఖ్య అతిథులుగా

ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవిలు పాల్గొన్నారు.




బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంఘాలను బలహీన పర్చే విధంగా కుట్ర జరుగుతుందని అందువల్లే వాట్సాప్‌లలో సంఘాలు విమర్శిస్తూ పోస్టింగులు పెడుతున్నారని, ఉపాధ్యాయులను చైతన్య పర్చుకోవడం ద్వారా అధిగమించాలని పిలుపునిచ్చారు.

యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా యుటియఫ్ శాఖ నిర్మాణాత్మకంగా పనిచేస్తుందని, సభ్యత్వాన్ని పెంచుకొని మరిన్ని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ 9వేల సభ్యత్వాన్ని అధిగమించాలని, భవనాన్ని సంవత్సరంలోపు పూర్తి చేయాలని, సిపిఎస్ సబ్ కమిటీలు ఏర్పాటుచేసి సిపిఎస్ జాతాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**కడప జిల్లా**

## సిపిఎస్ రద్దుయ్యేవరకు ఉద్యమం




**బద్వేలు :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధానం రద్దయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు పేర్కొన్నారు. జూన్ 11న స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో జరిగిన యుటియఫ్ ప్రాంతీయ మధ్యంతర కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జీవన భద్రతను కాలరాసే కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తున్నా పాలక వర్గాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. సిపిఎస్ రద్దు చేసేవరకూ తమ ఉద్యమం కొనసాగుతుందని, అందులో భాగంగా జులై 25 నుండి ఆగస్టు 5 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, తాలూకా మండల కేంద్రాలలో ప్రచార జాతాలు నిర్వహిస్తామన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయకపోతే భవిష్యత్తులో ఓటు అనే ఆయుధంతో పాలకులకు తగు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పాఠశాలలు ప్రారంభం కావస్తున్నా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, సమరూప దుస్తులు, సైకిళ్ళు సరఫరా చేయలేదని, పాఠ్యపుస్తకాలు లేకుండా విద్యా బోధన ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ మాట్లాడుతూ పాలకవర్గాలు ప్రభుత్వ విద్యారంగంపట్ల సవతి తల్లి ప్రేమ కనపరుస్తున్నాయని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.

ఉపాధ్యాయులకు గత 14 నెలలుగా పదోన్నతులు చేపట్టక పోవడం ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు లేకుండా విద్యాబోధన ఎలా జరుగుతుందని, నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ఆయన ప్రశ్నించారు. 398 స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, పిఆర్‌సి కమీషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని, గత పిఆర్‌సి అరియర్స్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2008 డిఎస్‌సి ఉపాధ్యాయులకు వేతన వ్యత్యాసాన్ని సరిచేసి, వేతన స్థిరీకరణ పోస్టులను అప్‌గ్రేడ్‌చేసి పదోన్నతులు నిర్వహించాలన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.శశిధర్ కుమార్, బద్వేలు మండల అధ్యక్షులు తిరుపాల్‌రెడ్డి, గోపవరం మండల అధ్యక్షులు సి.కంచిరెడ్డి, జిల్లా నాయకులు ఎస్.దేవానందం, బద్వేలు మండల ట్రెజరర్ శివప్రసాద్, గోపవలరం మండల ట్రెజరర్ ఎస్.మస్తాన్‌వలి, నాయకులు శ్రీనివాసులురెడ్డి, గురుమూర్తి, ఓబులేసు, దస్తగిరి, థామస్ ఫ్రాన్సిస్, వెంకటేష్ మస్తాన్‌రెడ్డి, విజయభాస్కర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

## పిఆర్‌సి కమీషన్ చైర్మన్‌ను నియమించాలి



పిఆర్‌సి కమీషన్‌కు వెంటనే చైర్మన్‌ను నియమించాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ డిమాండ్ చేశారు. పిఆర్‌సి కమీషన్‌ను మూడు నెలలకే కుదించి వెంటనే కొత్త వేతనాలను ఉద్యోగులకు చెల్లించాలన్నారు. 8న సిపిఎస్ రద్దుతోపాటు కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రాల్లో ఎస్‌టిఎఫ్‌ఐ ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఫ్యాప్టో, జెఎసి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. జూన్ 7న కార్మిక కర్షక భవన్‌లో యుటియఫ్ మధ్యంతర జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ,

రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్ పాల్గొన్నారు.

షేక్ సాబ్జీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందాయన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని వెంటనే ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. ఒకవేళ ఏ పార్టీ అయితే సిపిఎస్ రద్దుకు హామిని స్తుందో ఆ పార్టీకి మద్దతు ఇస్తామన్నారు. 2008లో నియమితులైన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లతోపాటు భాషా పండితుల పోస్టులన్నింటిని అప్‌గ్రేడ్ చేసి పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 10వేల డిఎస్‌సిలతోపాటు అదనంగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న 10వేల పోస్టులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుకోసం జులై నుండి అనంతపురం, చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల నుంచి మూడు బృందాలు జాతాలను నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 5న విజయవాడలో పెద్దఎత్తున బహిరంగసభను నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్, జె.సుధాకర్, ఎన్.నర్సింహుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై పోరాటాలను నిర్వహించేందుకు ముందు సాగాలని కోరారు. రాబోయే రోజుల్లో నిర్వహించే పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు జి.హేమంత్‌కుమార్, జయరాజు, యోహుషువా, మద్దిలేటి, తిమ్మన్న నాగమణి పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### పాలకులు ప్రపంచ బ్యాంక్‌కు తలొగ్గారు

పాలకులు అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంక్, ప్రపంచ వాణిజ్య సంస్థల షరతులకు తలొగ్గారని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. అందులో భాగంగానే ఉద్యోగులకు పెన్షన్ రద్దు చేశారని మండి పడ్డారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.సుధాకర్ అధ్యక్షతన జూన్ 24న ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశానికి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను (సిపిఎస్) ప్రభుత్వం రద్దుచేసి పాత పింఛను విధానం అమలు చేసేంతవరకు ఉద్యమిస్తామన్నారు. అందులో భాగంగా జులై 3వ వారంలో రాష్ట్ర జాతాను లేపాక్షి నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులను చైతన్యపరచి సిపిఎస్ రద్దుకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు అందించడంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలన్నారు. పీఈటి పండిట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, అప్‌గ్రేడ్ అయిన పోస్టులన్నింటినీ పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, నెలవారీ పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమణయ్య, కార్యదర్శులు అనిల్‌కుమార్, రామప్ప చౌదరి, సరళ, దేవేంద్రమ్మ, ప్రమీలమ్మ, సాయినాథ్‌బాబు, రఘు రామయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## యుటియఫ్ నూతన భవన శంఖుస్థాపన



**నెల్లూరు :** యుటియఫ్ నూతన భవన నిర్మాణానికి జూన్ 11న పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి చేతులమీదుగా శంఖుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రస్తుతం వున్న ఆఫీసు నిర్మించుకొన్న తర్వాత జిల్లాలో యుటియఫ్ ఉద్యమం బలపడిందన్నారు. ఈ భవన నిర్మాణం మరో మలుపు అవుతుందన్నారు. తన స్వంత పెన్షన్ నిధుల నుండి భవన నిర్మాణం కోసం లక్షరూపాయలు విరాళంగా ప్రకటించారు.

ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఉద్యమం బలమైందని, అందుకు తగ్గట్టుగా భవనం నిర్మించడం అవసరమన్నారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ సంవత్సరంలోపు భవన నిర్మాణం పూర్తి చేసేటట్లుగా టార్గెట్‌గా పెట్టుకోవాలని సూచించారు. విరివిగా విరాళాలు ఇవ్వాలని పిలుపునివ్వగా అక్కడికక్కడే 6 లక్షల రూపాయలు హామీలు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, సిఐటియు నాయకులు మోహన్‌రావు సందేశాలిచ్చారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.మస్తానయ్య, ఎన్.నవ కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో ఈ మొత్తం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.గోపాల్, రాజశేఖర్, అచ్చయ్య, మాధవ, కుమారస్వామి, రామ్మూర్తి, వీరేంద్రనాధ్, శివప్రసాద్, మురళి, జి.వి.భాస్కర్ తదితరులు జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కుటుంబ సంక్షేమ పథకం చెక్ పంపిణీ



ది.18.06.2018న కడియం మండలం వేమగిరి ప్రాథమిక పాఠశాల నం.1నందు కడియం మండల శాఖ అధ్యక్షులు యు.వీర భద్రరావు అధ్యక్షతన దివంగత బూసి జాన్సన్ సంస్మరణ సభ జరిగింది. సభలో మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.పుల్లయ్య, మండల విద్యాశాఖాధికారి లజపతిరాయ్ చేతులమీదుగా బూసి జాన్సన్ కుటుంబ సభ్యులకు 2.5 లక్షల సంఘీభావ విరాళం చెక్ అంద జేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇ.చైతన్యకిరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.వి.రత్నకుమారి, కుటుంబసంక్షేమ ప్రధానకార్యదర్శి సిహెచ్.వి.రమణ, డైరెక్టర్ కె.గోవిందు, మండల శాఖ ప్రధానకార్యదర్శి ఎన్.ఈశ్వరరావు, పరిసర శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

# నిరసనలు - ధర్నాలు

**తూర్పుగోదావరి జిల్లా**

### సిపిఎస్ రద్దు కోరుతూ యస్‌టిఎఫ్ఐ ధర్నా



కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. జూన్ 8న కాకినాడ కలెక్టరేట్ వద్ద యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.వి. రాఘవులు అధ్యక్షతన జరిగిన ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. సిపిఎస్ రద్దు రాజకీయ పార్టీల అజెండాగా మార్పుజరిగే తరహాలో ఉద్యమ కార్యాచరణ ఉండాలన్నారు. ధర్నా శిబిరాన్ని ప్రారంభించిన యస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ ఈ పోరాటం జాతీయ స్థాయిలో దేశవ్యాప్తంగా జరుగుతోందన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ హక్కుల సాధనలో యుటియఫ్ రాజీలేని వైఖరిని అవలంభిస్తుం దన్నారు. యుటియఫ్ బలపరుస్తుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర మహాసభలలో సిపిఎస్ రద్దు తీర్మానాన్ని చేసినట్లు తెలియజేశారు. ఏపిసిపిఎస్ యుఎస్ సంఘ బాధ్యులు రవికుమార్, బాషా, టి.విశ్వనాథ్, వ్యాయామోపాధ్యాయ సంఘ జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్.జార్జి, జెవివి జిల్లా అధ్యక్షులు ప్రసాద్, సిఐటియు నాయకులు యం.రాజశేఖర్, వీరలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజా, సోషల్ వెల్ఫేర్ ఉపాధ్యాయ సంఘ నాయకులు పెద్దిరాజు శిబిరానికి వచ్చి సంఘీభావాన్ని తెలియజేశారు.

యుటియఫ్ జిల్లా బాధ్యులు టి.కామేశ్వరరావు, జోగా అప్పారావు, చక్రవర్తి, పెంకె వెంకటేశ్వరరావు, షరీఫ్, వాషింగ్టన్, చలపతి, నగేష్, సోనీ, ఆర్.వి.రమణమూర్తి, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, యం.వి. సాయిరామ్, యు.వి.సత్యనారాయణ, యస్.వీరబాబు, కె.వి.ప్రసాద్ బాబు, సిహెచ్.వి.రమణ, వి.వి.నరసారెడ్డి, ఐ.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### సిపిఎస్ రద్దు మరియు కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా


**మచిలీపట్నం :** జెఎసి ఈస్ట్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో ఎస్‌టిఎఫ్ఐ & ఏఐఎస్‌జిఇఎఫ్ పిలుపు మేరకు కృష్ణా జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద జూన్ 8న ధర్నా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి తూర్పు కృష్ణా జెఎసి ఛైర్మన్ దల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు కోరుతూ తీర్మానం చేసి రాష్ట్ర జెఎసికి పంపుతామని అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెలకు కూడా వెనుకాడేది లేదన్నారు.




ఈ కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఏ. ఉమామహేశ్వరరావు, ఐసియు ప్రధానకార్యదర్శి కిషోర్ కుమార్, జిల్లా కార్యదర్శులు కెఎల్ శ్రీనాథ్, షౌకత్‌హుస్సేన్, సాగర్, శ్రీనివాసుల రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరైనారు.

**గుంటూరు జిల్లా**

### ఉపాధ్యాయుడికి న్యాయం చేయాలి




నెల్లూరు నగర పాలక సంస్థ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ కె.వెంకటేశ్వర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యం లో గుంటూరు బ్రాడీపేటలోని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వేతన స్థిరీకరణలో వెంకటేశ్వర్లకు అన్యాయం జరగడంతో ఆర్‌డి జి.శ్రీనివాసరావును కలిసిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, బొడ్డు నాగేశ్వర రావు సమస్య పరిష్కారానికి 24 గంటల సమయం ఇచ్చి అల్టిమేటం విధించారు. ఈ మేరకు వేతన స్థిరీకరణ ఆర్డర్ తీసుకుని వెళ్లేందుకు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీతోపాటు ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు ఆర్‌డి కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్‌డి అందుబాటులో లేకపోవడం, ఆర్డర్ కాపీ విషయమై సిబ్బంది నుంచి స్పష్టత రాకపోవడంతో కార్యాలయ ఆవరణలో బైఠాయించి ధర్నాకు దిగారు. ఉపాధ్యాయు డికి జరిగిన అన్యాయాన్ని సవరించి వేతన స్థిరీకరణ చేసినట్లుగా ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని తేల్చిచెప్పారు.

ఆర్‌డి కార్యాలయ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుడికి వేతన స్థిరీకరణ చేసిన ఆర్డర్ కాపీని తెచ్చి నాయకులకు అందజేశారు.

(తరువాయి 20వ పేజీలో)

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ: టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: ikyopadhyaya1975@gmail.com

**ప్రశ్న :** **మా తమ్ముడు 9వ తరగతి అనంతరం ఓపెన్ యూనివర్శిటీ ద్వారా నేరుగా డిగ్రీ పూర్తిచేసి, తెలుగు పండిట్ ట్రైనింగ్ చేశాడు. రాబోవు డిఎస్‌సి వ్రాయటానికి అర్హత ఉంటుందా? పదవ తరగతి లేకుండా డిగ్రీ చేస్తే ప్రభుత్వోద్యోగానికి ఇబ్బంది ఉంటుందా? పుట్టిన తేదీ ఎలా తీసుకుంటారు?**

**– రమేష్, నెల్లూరు**

**జవాబు :** డిఎస్‌సికి ఉండే అర్హతలగురించి డిఎస్‌సి నోటిఫికేషన్ లో పేర్కొనడం జరుగుతుంది. డైరెక్ట్ డిగ్రీ చేయడం వలన ఎలాంటి ఇబ్బంది ఉండదు. పుట్టినతేదీ సర్టిఫికెట్ ఆధారంగా పుట్టిన తేదీని పరిగణనలోకి తీసుకుంటారు.

**ప్రశ్న :** **పిహెచ్ అలవెన్స్ ఏఏ సందర్భాలలో కోత విధిస్తారు?**

**– చిక్కాల శ్రీను**

**జవాబు :** సిఎల్ మినహా మిగిలిన సెలవులలో ఉన్న సందర్భంలో వేసవి, దసరా సంక్రాంతి సెలవులలోను పిహెచ్ అలవెన్స్ చెల్లించరు.

**ప్రశ్న :** **మేము వేసవి సెలవులలో డిఇఓ గారి ఉత్తర్వుల ప్రకారం వివిధ శిక్షణా తరగతులకు రిసోర్స్ పర్సన్‌గా పని చేశాము. మాకు సంపాదిత సెలవు వస్తుందా? ఉత్తర్వులు తెలుపగలరు.**

**– జి.సత్యనారాయణ, కొప్పాక, ప॥గో॥**

**జవాబు :** వస్తాయి. జిఓ నం.35 విద్య; తేది.16.01.81 ప్రకారం వేసవి సెలవులలో పనిచేసిన కాలానికి సంపాదిత సెలవు జమ చేయాలి.

**ప్రశ్న :** **నేను 11.06.2018న పదవ తరగతి పరీక్ష విధులు నిర్వర్తించాను. ఆ రోజుకు సంపాదిత సెలవు వస్తుందా? 19 నుండి 23 వరకు చేసిన విధులకు సిఎల్ ఇస్తారా?**

**– ఎస్.చంద్రమోహన్, హిందూపురం, అనంతపురం**

**జవాబు :** ఇస్తారు.

**ప్రశ్న :** **మా పాఠశాలలో సీనియర్లు అంగీకారం తెలపనందున అందరికంటే జూనియర్ అయిన నన్ను డెప్యుటేషన్ వేశారు. సరియైనదేనా?**

**– జె.ఎస్.గిరిశంకర్, గుంటూరు**

**జవాబు :** ఉన్న వారిలో జూనియర్‌ని డెప్యుటేషన్ వేయాలి. సీనియర్లు అంగీకారం తెలిపితే వారినే డెప్యుటేషన్ వేయాలి. మీ విషయంలో సీనియర్లు ఎవరూ అంగీకారం తెలపనందున మిమ్ములను డెప్యుటేషన్ వేస్తారు.

**ప్రశ్న :** **నేను ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా 12 సం॥ల సర్వీస్ పూర్తి చేశాను. నా అర్హతలు బిఏ టిటిసి. నాకు 12 సం॥ల స్కేలు వస్తుందా?**

**– కె.రఘు, హావిలిగి, అనంతపురం**

**జవాబు :** మీరు ఏ మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్నారో తెలపలేదు. జిల్లా పరిషత్ / మండల పరిషత్ / మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తుంటే మీరు తదుపరి ప్రమోషన్ పోస్టు అయిన ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుని అర్హతలు కలిగి ఉన్నందున 12 సం॥ల స్కేలు మంజూరు చేయబడుతుంది.

**ప్రశ్న :** **ఏ.పి.టెల్ యాప్‌లో ఫోన్ నెంబరు తప్పుగా నమోదు అయింది. అలాగే సెలవుల వివరాలు కూడా తప్పుగా నమోదు అయ్యాయి. ఏ విధంగా సవరించవచ్చు.**

**– బి.కాత్యాయిని, నందికొట్కూరు**

**జవాబు :** సిఎస్ఇ వెబ్‌సైట్‌లో మీ మండల విద్యాశాఖాధికారి లాగిన్ ఐడి ద్వారా తప్పులను సరిచేసుకోవచ్చు.

**ప్రశ్న :** **ఇన్-కం-టాక్స్ ఇ-ఫైలింగ్ ఎప్పటిలోగా చేయాలి?**

**–పి.సుబ్రహ్మణ్యం, నెల్లూరు**

**జవాబు :** జులై 31లోపు ఇ-ఫైలింగ్ చేయవలసి వుంటుంది.

**ప్రశ్న :** **నేను 20 సం॥ల సర్వీస్ పూర్తి చేశాను. ప్రస్తుతం వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలని అనుకుంటున్నాను. నాకు పెన్షన్ ఎలా ఫిక్స్ చేస్తారు?**

**– ఎస్.కె.వహీద్, చిత్తూరు**

**జవాబు :** మీకు 5 సం॥ల వెయిటేజి కలిపి (మీకు ఇంకా 5 సం॥లపైన సర్వీస్ ఉంటే) మొత్తం 25 సం॥ల సర్వీసు చేసినట్లుగా భావించి చివరి వేతనం $\times\frac{1}{2}\times\frac{25}{66}$ సూత్రం ప్రకారం లెక్కించి పెన్షన్ ఫిక్స్ చేస్తారు.

**ప్రశ్న :** **హామీ పత్రాల ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ల జిఓ ప్రకారం జులై 2013లో పే ఫిక్స్ చేసుకోవచ్చా? పిఆర్‌సి పార్ట్-2ను ఇప్పుడు ఫిక్స్ చేసిన వేతనంపైనే బిల్లు చేస్తారా? పార్ట్-3కి కూడా అరియర్ వస్తుందా?**

**– టి.శ్రీనివాసరావు, తూ॥గో॥**

**జవాబు :** జిఓ ఆర్‌టి నం.140 విద్య; తేది.27.06.2018 ప్రకారం హామీ పత్రాల వారికి 2010 వేతన స్కేళ్ళలో నోషనల్ ఇంక్రిమెంట్లు యిచ్చి, 2015 వేతన స్కేళ్ళలో వేతన స్థిరీకరణ చేస్తారు. 2015 స్కేళ్ళలో మిగిలిన వారు చెల్లించిన విధంగానే మీకు కూడా బకాయిలు చెల్లించబడతాయి. ★

ఆర్డర్ ప్రతిని పరిశీలించినవారు పే ఫిక్సేషన్ ఆర్డర్ సిద్ధం చేసినప్పటికీ అందులోనూ సదరు ఉపాధ్యాయుడిని ఎగనెస్ట్‌గా చూపడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఉత్తర్వులను సవరించి ఇస్తేనే తాము అంగీకరిస్తామని స్పష్టంచేసే వరకు ఆర్‌డి కార్యాలయం ప్రాంగణంలోనే బైఠాయించారు. విషయం తెలుసుకున్న కార్యాలయానికి వచ్చిన ఆర్‌డి జి.శ్రీనివాసరావు నాయకులతో మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లకు పే ఫిక్సేషన్‌లో జరిగిన తప్పిదాన్ని సవరించి అదేరోజు రాత్రి సమయంలో ఉత్తర్వులు విడుదల చేశారు. దీంతో యుటియఫ్ నాయకులు ఆందోళన విరమించారు. ధర్నాలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి, జిల్లా అధ్యక్షుడు కె.నాగమల్లేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, కార్యదర్శులు జి.శివపూర్ణయ్య, ఎండీ గౌస్ గయాసుద్దౌలా పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

**విజయవంతమైన ఎస్‌టిఎఫ్ఐ, ఏఐఎస్‌జిఇఎఫ్ ధర్నా**



ఎస్‌టిఎఫ్ఐ, ఏఐఎస్‌జిఇఎఫ్ జాతీయ సంఘాల పిలుపు మేరకు జూన్ 8న సిపిఎస్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ రద్దుచేసి రెగ్యులర్ నియమకాలు చేపట్టాలనే డిమాండ్ల సాధనకోసం జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎస్, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ లాంటి అమానీయ విధానాల రద్దుకోసం ఎస్‌టిఎఫ్ఐ, ఏఐఎస్‌జిఇఎఫ్ లాంటి జాతీయ సంఘాల పోరాటం ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిందని, ఇప్పటికే 17 రాష్ట్రాల్లో చర్చ మొదలైందని, దుర్మార్గమైన సిపిఎస్, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానాలు రద్దు అయ్యేవరకు ఐక్యపోరాటాలు నిర్వహించేందుకు అందరూ సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. సరళీకరణ ఆర్థిక విధానాల్లో భాగంగా ఈ సమస్యలు వచ్చాయని, అంతర్జాతీయంగా విధానాలపై రెఫరెండంగా ఎన్నికలు జరుగుతున్నాయని, ఈ విధానాల రద్దు చేస్తామనే వారు గెలుస్తున్నారని తెలియజేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన ధర్నాలో 150మంది పాల్గొన్నారు. యుటియఫ్ గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, జిల్లా కార్యదర్శుల ఎంసి అచ్చయ్య, ఎన్.మధుసూధనరావులు పాల్గొన్నారు.

యుటియఫ్ జిల్లాశాఖ పిలుపుమేరకు జిల్లాలోని 46మండల కేంద్రాల్లో నిరసన ధర్నాలు నిర్వహించారు. నెల్లూరు మండలంలో 400మంది ఉపాధ్యాయులు బ్యానర్, ప్లకార్డులు చేబూని సుంకు చెంగన్న పాఠశాల నుండి మద్రాసు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి సుంకు చెంగన్న పాఠశాలయందు నిరసన ధర్నా చేశారు. ఈ ర్యాలీ ధర్నాకు జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, నెల్లూరు (రూ) ప్రధానకార్యదర్శి పి.పించలయ్య నాయకత్వం వహించారు.

విడవలూరు మండల కేంద్రంలో జరిగిన నిరసన ధర్నాకు జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య, ఐక్యఉపాధ్యాయ పత్రిక సంపాదక వర్గ సభ్యులు సిహెచ్.శ్రీహరిలు నాయకత్వం వహించారు. ఆయా కేంద్రాల్లో జిల్లా నాయకులు, మండల నాయకులు నాయకత్వం వహించి విజయవంతం చేశారు. 46 మండల కేంద్రాల్లో 5000పైగా ఉపాధ్యాయులు నిరసన ధర్నాలో పాల్గొని జయప్రదం చేశారు.

**కడప జిల్లా**

**ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరిచే కుట్ర**




విద్యారంగాన్ని బలహీనపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని అందులో భాగంగానే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను ఇప్పటివరకు పంపిణీ చేయలేదని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా ధ్వజమెత్తారు. జూన్ 21న కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని యుటియఫ్ ధర్నా చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడంలోనూ విద్యాశాఖమంత్రి వైఫల్యం చెందారని ఆరోపించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తోందని మండిపడ్డారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విజయ్‌కుమార్, సుబ్బరాజు మాట్లాడుతూ అక్రమ బదిలీలను అపాలన్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడు చంద్రశేఖర్, సహాధ్యక్షులు కృష్ణారెడ్డి, రూతు ఆరోగ్యమేరి, రాష్ట్ర కౌన్సిలర్ గంగన్న, జిల్లా ట్రెజరర్ హరిప్రసాద్, విద్యావికాస కన్వీనర్ రాజశేఖర్ రాహుల్, జెవివి ప్రధానకార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**సిపిఎస్ రద్దు చేస్తూ తీర్మానించాలి**



కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఎస్‌టిఎఫ్ఐ (స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) జాతీయ కౌన్సిల్ సభ్యులు కె.సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దుచేసే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. జూన్ 8న కలెక్టరేట్ ఎదుట ఎస్‌టిఎఫ్ఐ ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఉద్యోగ, ఉపాధ్యాయ జెఏసి ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులర్, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరుతూ ధర్నాను నిర్వహించారు. ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయ జెఏసి చైర్మన్ సిహెచ్.వెంగల్‌రెడ్డి, ఫ్యాప్టో చైర్మన్ హెచ్. తిమ్మన్న, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.ఎల్లప్ప, జె.సుధాకర్, ఏపిఎన్‌జిఓ సంఘం జిల్లా కార్యదర్శి వి.జవహర్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.సురేష్‌కుమార్ మాట్లాడారు.

సరళీకృత ఆర్థిక విధానాల అమలులో భాగంగా పాలకపక్షాలు సిపిఎస్ విధానాన్ని తెచ్చాయన్నారు. ఉద్యోగులకు ఇన్నాళ్లు పెన్షన్ పొందే హక్కును కూడా లేకుండా పాలకులు ఈ విధానాన్ని అమలు చేసారన్నారు. ఈ విధానం అమలు చేయడం వల్ల ఉద్యోగుల జీవిత భద్రత లేకుండాపోతుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ దీర్ఘకాలిక పోరాటాలను చేపడతామన్నారు. ఈ పోరాటాలకు అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మద్దతు నిస్తున్నాయని పేర్కొన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిహెచ్ వెంగల్‌రెడ్డి, హెచ్.తిమ్మన్న మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేసేవరకు ఐక్యఉద్యమాలను చేపడతామన్నారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు కూడా పాల్గొని కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. కమలాకరరావు, కరుణానిధి మూర్తి, రఘు, యుటియఫ్ జిల్లా నాయకులు జి.హేమంత్‌కుమార్, జయరాజు, రవికుమార్, సర్వేశ్వరరెడ్డి, మద్దిలేటి, నాగేశ్వరావులతోపాటు పలువురు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

**పాఠశాలలకు ఉచిత పాఠ్యపుస్తకాలను వెంటనే అందించాలి**




యుటియఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్ అధ్యక్షతన ఉచిత పాఠ్య పుస్తకాలను వెంటనే అందించాలని తదితర డిమాండ్లపై జూన్ 23న నిరసన కార్యక్రమము నిర్వహించడమైనది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జిలాన్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 12 రోజులు కావస్తున్నా ఏ ఒక్క విద్యార్థికి పూర్తిస్థాయి పాఠ్యపుస్తకాలు అందలేదు. ఇప్పటికే జిల్లా కేంద్రానికి 7.88 లక్షల పాఠ్యపుస్తకాలు మాత్రమే చేరాయని ఇంకా దాదాపు 15 లక్షల పుస్తకాలు అవసరమని, ఇంత నిర్లక్ష్యముగా ప్రభుత్వం ప్రభుత్వ విద్య పట్ల వివక్షత చూపుతున్నదని అలాగే ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 1వ తరగతి నుంచి ఇంగ్లీషు మీడియం కొరకు పుస్తకాలు ముద్రించకపోవడం దారుణమని, పిల్లలు ఇంగ్లీషు మీడియం వదిలే పరిస్థితిని ప్రభుత్వమే కల్పిస్తుందని వెంటనే సప్లై చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య, గౌరవాధ్యక్షులు నాగేంద్ర బాబులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దాదాపు 54 లక్షల ఏకరూప దుస్తులు అవసరమని, ఇప్పటికి వాటి సంగతేమో తెలియదని, ఈ విద్యా సంవత్సరంలోనైనా సరిపడినన్ని ఏకరూప దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు అనిల్‌కుమార్, కోటేశ్వర రావు, ఈశ్వరయ్య, దేవేంద్రమ్మ, రూత్, సరళ, ప్రమీళమ్మలు, నాయకులు ఖాన్, నారాయణప్ప, శేషు, సిద్ధన్న, హెన్రీ, రమేష్, గోపాల్, సాయినాథ్‌బాబు, లింగమయ్య, వెంకట్రాముడు, నల్లప్ప, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యోగ భద్రత కల్పించండి**




రాష్ట్రంలో పనిచేస్తున్న సిపిఎస్ ఉద్యోగులకు ఆర్థికపరమైన అన్ని సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని ఫ్యాప్టో రాష్ట్ర అధ్యక్షుడు బాబురెడ్డి డిమాండ్ చేశారు. పింఛన్ సాధన సమితి, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 8న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బాబురెడ్డి హాజరయ్యారు. బాబురెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో 2004 తర్వాత కొలువుపొందిన ఉద్యోగులంతా ఆర్థికంగా అన్ని రకాలుగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా పదవీ విరమణ వయస్సులో పింఛన్ రాక కుటుంబాలన్నీ వీధిన పడాల్సి వస్తోందన్నారు. వృద్ధాప్యంలో కనీసం ఆరోగ్యం కూడా చూపించుకో లేని దుస్థితి ఉందన్నారు. సిపిఎస్ రద్దుపై ప్రభుత్వంతో పోరాడుతూనే ఉన్నామనీ, పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులను అన్ని శాఖల్లో నియమిస్తున్నారనీ.. ఔట్‌సోర్సింగ్ వ్యవస్థనే రద్దుచేసి సిపిఎస్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు.

ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామిరెడ్డి, నాయకులు తోట చెన్నప్ప, రమణయ్య, నర్సయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# సదస్సులు - సమావేశాలు

**తూర్పుగోదావరి జిల్లా**

**ఇ-ఫైలింగ్, సిఎఫ్ఎంఎస్, ఆన్‌లైన్ దరఖాస్తు విధానాలపై అవగాహన సదస్సు**

**జగ్గంపేట :** జూన్ 2వ తేదీన జగ్గంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంనందు ఇ-ఫైలింగ్, సిఎఫ్ఎంఎస్, ఆన్‌లైన్ దరఖాస్తు విధానం మొదలగు అంశాలపై క్లాస్ జరిగింది. ఈ క్లాసులలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి నరసారెడ్డి ఇ-ఫైలింగ్, సిఎఫ్ఎంఎస్ అంశాలపై హాజరైన ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. జిల్లా కార్యదర్శి యస్.వీరబాబు మెడికల్ రీయింబర్స్‌మెంట్, పాస్‌పోర్ట్, అబ్రాడ్ పర్మిషన్ ఆన్‌లైన్‌లో ఎలా చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి యం.వి. సాయిరామ్, రాష్ట్ర కౌన్సిలర్లు పి.వి.వి.సత్యనారాయణ, పి.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

**పెట్రో, డీజిల్ ధరలు - ప్రభుత్వ విధానాలు అనే అంశంపై స్టడీ సర్కిల్స్**



జూన్ 28న రామచంద్రపురం కేంద్రంనందు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఇ.వి.యస్.యస్.ఆర్.ప్రసాదరావు, జగ్గంపేట కేంద్రం నందు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జిహెచ్‌యస్‌పి వర్మ, జూన్ 29న పి.గన్నవరం కేంద్రంనందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతినీడి శ్రీనివాసరావు, అయినవిల్లి కేంద్రంనందు జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు, గోకవరం కేంద్రంనందు జిల్లా కార్యదర్శి యస్. సరోజినీదేవి, కొత్తపేట కేంద్రంనందు జిల్లా కార్యదర్శి జి.వి.రమణ, కపిలేశ్వరపురం కేంద్రం నందు జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు, సఖినేటిపల్లి కేంద్రం నందు జిల్లా కార్యదర్శి నల్లి విశ్వనాథ్, జూన్ 30న ఐ.పోలవరం కేంద్రంనందు జిల్లా కార్యదర్శి కె.వి.వి.నాగేశ్వర రావు, అంబాజీపేట కేంద్రంనందు జిల్లా కార్యదర్శి జి.వి.రమణ, ఏలేశ్వరం కేంద్రనందు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జిహెచ్.యస్.పి. వర్మలు స్టడీసర్కిల్ అంశాన్ని బోధించి ఉపాధ్యాయులను చైతన్య పరిచారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి**

**భీమవరం :** ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని, ఉపాధ్యాయ ఉద్యమాన్ని ఉపాధ్యాయులందరూ అధ్యయనం చేసి ఉద్యమ కార్యకర్తలుగా ఎదగాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ సూచించారు. స్థానిక యుటియఫ్ కార్యాలయంలో జూన్ 16న జరిగిన ఉద్యమ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రను బోధించారు. ఆయన మాట్లాడుతూ చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, రామిరెడ్డి, ఎస్ఆర్ పోలిశెట్టి వంటి మహనీయులు తమ జీవితాలను త్యాగంచేసి ఉపాధ్యాయుల జీవితాల మెరుగుదలకు కృషి చేశారన్నారు.



శిక్షణ తరగతులకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్. పట్టాభిరామయ్య ప్రిన్సిపాల్‌గా వ్యవహరిం చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ కె.సత్తిరాజు, జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి పాల్గొని పని పద్ధతులు, ఆడిట్ నిర్వహణపై అవగాహన కల్పించారు. 100మంది ఉపాధ్యాయులు, జిల్లా ఉపాధ్యక్షుడు ఏకెవీ రామభద్రం, జిల్లా కార్యదర్శులు ఎం.ఐ.విజయకుమార్, శిరీష, రాష్ట్ర కౌన్సిలర్స్ పి.సీతా రామరాజు, కె.మోహన్, కె.రాజశేఖర్, శ్రీనివాసన్, వివిధ మండలాల శాఖల నాయకులు, జిల్లా పరిషత్ ఆడిట్ కమిటీ సభ్యుడు పి.శ్రీనివాస రా.ఉ పాల్గొన్నారు.

**సిపిఎస్‌ను రద్దు చేయకుంటే నిరవధిక సమ్మె**

**పాలకొల్లు :** శాసన సభలో సిపిఎస్ విధానాన్ని రద్దుచేస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపకుంటే నవంబర్ 15 తర్వాత ఏ క్షణానైనా నిరవధిక సమ్మెకు సిద్ధమని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి అన్నారు. పాలకొల్లు బిఆర్ఎంవీ పురపాలక ఉన్నత పాఠశాలలో జూన్ 21న జరిగిన యుటియఫ్ సమావేశానికి పట్టణ శాఖ అధ్యక్షుడు పి.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపీమూర్తి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం 14 ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. ఈ విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులను, ఉపాధ్యాయులను మోసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వాలపై నిరసన తెలిపేలా శ్రీకాకుళం, చిత్తూరు, అనంతపురం జిల్లాల నుంచి బయలుదేరే పోరు జాతాలు ఆగస్టు 3,4 తేదీలకు విజయవాడ చేరుకుంటాయన్నారు. 5న సిపిఎస్ బాధిత ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు మద్దతు ఇచ్చే పార్టీల నాయకులతో బహిరంగసభ నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.86లక్షలమంది బాధితులు ఉన్నట్లు గోపీమూర్తి పేర్కొన్నారు. పురపాలక సంఘాల్లో గత ఏడాదిన్నరగా నిలిపివేసిన పదోన్నతులను వెంటనే అమలు చేయాలన్నారు. జిఓ ఎంఎస్

నం.506కింద బదిలీ చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే ఉత్తర్వులు ఇప్పించాలని కోరారు. ఖాళీలను డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలన్నారు.

ఏలూరులో హనుమాన్ జంక్షన్ వరకు జరిగే ద్విచక్రవాహన ప్రదర్శనలో ఉపాధ్యాయ వర్గాలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షుడు ఎ.కె.వి.రామభద్ర, జిల్లా కార్యదర్శి సిహెచ్.శిరీష, రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసన్, పట్టణ శాఖ ప్రధానకార్యదర్శి డి.ఏసుబాబు పాల్గొన్నారు.

### ఆదర్శనీయుడు రాఘవరాజు



**భీమవరం :** అమరజీవి కలిదిండి రాఘవరాజు త్యాగమయ జీవితం ఉపాధ్యాయ లోకానికి ఆదర్శనీయమని ఆయన 9వ వర్ధంతి సభలో పాల్గొన్న వక్తలు అన్నారు. యుటియఫ్ జిల్లాశాఖ అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన జులై 1న భీమవరం సభలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ రాఘవరాజు జిల్లా ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించటంలోనూ దానిని అభివృద్ధి చేయటంలోనూ అహర్నిశలు కృషి చేశారన్నారు. ఆయన ఉద్యమనేత మాత్రమే కాక ఆదర్శ ఉపాధ్యాయుడన్నారు. పోలిశెట్టి, రాఘవరాజు, వెంకటస్వామి, రామిరెడ్డిలు నెలకొల్పిన విలువలను కాపాడుకోవటమే వారికి అర్పించే ఘనమైన నివాళి అన్నారు.

యుటియఫ్ జిల్లాలో అగ్రగామి ఉపాధ్యాయ సంఘంగా ఎదగటానికి దాని సైద్ధాంతిక నిబద్ధతే కారణమన్నారు. కార్యక్రమాలను నిర్వహించటంలో సమయపాలన పాటించేవారన్నారు. వాటిని ఉపాధ్యాయులందరూ ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి, సహాధ్యక్షులు ఏ.కె.వి.రామభద్రం, కె.హరిప్రియ, జిల్లా కార్యదర్శులు ఎంఐ విజయ కుమార్, సిహెచ్.పట్టాభిరామయ్య, ఆకుమర్తి విక్టర్, కె.శిరీష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పియు నరసింహారావు, రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామరాజు, జిల్లా కోశాధికారి జి.సూరపరాజు, యుటియఫ్ సీనియర్ నాయకులు కె.సూర్యనారాయణరాజు, సిహెచ్.వెంకటరత్నం, ఎం.గాంధీరాజు, పి.సత్యనారాయణరాజు, జి.వి.వి.రామానుజరావు, రాఘవరాజు కుమార్తె అల్లుడు అన్నపూర్ణ, ప్రొఫెసర్ డి.సత్యనారాయణరాజు, ఎం.రవితేజ, పి.ఎస్.విజయరామరాజు, కె.వామనమూర్తి, టి.వెంకటేశ్వరరావు, పాలా ఏసుదాసు, మల్లుల శ్రీనివాస్, ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజులు పాల్గొన్నారు. సభకు ముందు రాఘవరాజు చిత్రపటానికి మాజీ శాసనసభ్యులు రాము సూర్యారావు పూలమాలవేసి నివాళులర్పించారు. సభలో జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరయ్యారు.

### కృష్ణా జిల్లా

### సిపిఎస్ రద్దు చేయకుంటే నిరవధిక సమ్మె



**గుడివాడ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ శాసన సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపకుంటే నవంబర్ 15 తర్వాత ఏ క్షణాన్నైనా నిరవధిక సమ్మెకు సిద్ధమని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ అన్నారు. స్థానిక ఏజీకే హైస్కూల్‌లో గుడివాడ రీజియన్ పరిధిలోని 13 మండలాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ 14 యేళ్లగా పోరాటాలు చేస్తున్నామన్నారు. ఈ విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఉద్యోగులను మోసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు జులై 21 నుంచి ఆగస్టు 5 వరకు శ్రీకాకుళం, చిత్తూరు, అనంతపురం జిల్లాల నుంచి జాతా బయలు దేరుతుందన్నారు. ఆగస్టు 3,4 తేదీలకు మూడు ప్రాంతాల జాతాలు విజయవాడకు చేరుకుంటాయన్నారు. 5వ తేదీ విజయవాడలో సిపిఎస్ బాధిత ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మద్ధతు ఇచ్చే పార్టీల నాయకులతో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 1.86 లక్షలమంది ఉద్యోగులు సిపిఎస్ బాధితులుగా ఉన్నారన్నారు. రానున్న వర్షాకాలం సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో సిపిఎస్ విధానాన్ని రద్దుచేస్తూ తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురాని పక్షంలో నవంబర్ 15 అనంతరం ఎప్పుడైనా నిరవధిక సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు. జిల్లా పరిషత్, మున్సిపాలిటీల్లో గత ఏడాదిన్నరగా ప్రమోషన్లు నిలిపివేశారన్నారు. వాటిని వెంటనే అమలుచేసి కొత్తగా ఏర్పడిన ఖాళీలను డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణమోహన్, జిల్లా గౌరవాధ్యక్షుడు ఇ.రమేష్, కార్యదర్శులు బండి గోవర్ధనరావు, రామ్ ప్రసాద్, సీతారామయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

### సిపిఎస్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలు రద్దు చేయాలి




సిపిఎస్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలు రద్దు చేయాలని కోరుతూ జూన్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎం.హనుమంతరావు, సెక్రటరీ జనరల్ వి.వి.శ్రీనివాసరావు తెలిపారు. నేడు ఎస్‌టియు కార్యాలయం లో జిల్లా ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం చైర్మన్ ఎం.హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని తెలిపారు.

ఈ సందర్భంగా చైర్మన్, సెక్రటరీ జనరల్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సామాజిక భద్రతతో కూడిన పాతపెన్షన్ విధానం పునరుద్ధరించాలి, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని కోరుతూ ఎస్‌టిఎఫ్ఐ, ఏఐఎస్‌జిఇఎఫ్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. రాష్ట్రంలో ఫ్యాప్టో సభ్య సంఘాలతోపాటు, జెఎసి జిల్లా కమిటీలు ధర్నాకు పూర్తి మద్దతు ప్రకటించామని తెలిపారు.

సిపిఎస్ విధానం రద్దు కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఫ్యాప్టో కో-చైర్మన్స్ కె.బసవలింగారావు, ఎం.వి.ప్రసాద్, ఫ్యాప్టో కోశాధికారి పి.సాంబయ్య, యుటియఫ్ అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు, ఫ్యాప్టో సంఘాల నేతలు ఎస్.రామచంద్రయ్య, వి.లక్ష్మీకాంతం, శ్రీనివాసరావు, కె.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ డెప్యుటేషన్ రద్దు చేయాలి




**మాచర్ల :** యుటియఫ్ మాచర్ల మండల శాఖ కార్యవర్గ సమావేశం జూన్ 28న మండల అధ్యక్షుడు పి.రామారావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన షేక్ గాలిబ్ సాహెబ్ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతాలలో కొందరు ఉపాధ్యాయులు అక్రమ డెప్యుటేషన్ వేయించుకొని గుంటూరు ప్రాంతానికి వెళ్ళుచున్నారని వెంటనే అక్రమ డెప్యుటేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ ఎస్‌వివిఎస్ నాగరాజు మాట్లాడుతూ పాఠశాలలు తెరచి 15 రోజులు గడిచినప్పటికి పాఠ్య పుస్తకాలు పూర్తిస్థాయిలో అందలేదు, వెంటనే పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందజేయాలని కోరారు.

పల్నాడు ప్రాంతంలోని ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత చాలా ఉన్నది. వెంటనే ప్రమోషన్ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని ప్రధానకార్యదర్శి ఏ.నాసర్‌రెడ్డి కోరారు.

ఈ సమావేశంలో కెవి నాగార్జునరాజు, డి.ఏడుకొండలు, ఎస్‌కె నసీరు, శివకోటేశ్వరరావు, రమేష్ నాయుడు, కె.కేశవరెడ్డి, టి.గోవింద రెడ్డి, ఎస్ఏ అల్లాముస్తాఫా, జెవికెఎస్ ప్రసాదు, పి.భాస్కరరావు, చుక్కా నాయక్ తదితరులు హాజరు అయినారు.

**నెల్లూరు జిల్లా**

### ఉద్యోగుల హెల్త్‌కార్డుల సమస్యలపై సమావేశం



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రినందు జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ దయాకర్ అధ్యక్షతన ఇహెచ్ఎస్ సమావేశం జూన్ 23న అధ్యక్షతన జరిగింది. డాక్టర్ దయాకర్ సిహెచ్ఎస్‌లో వస్తున్న సమస్యలు, సక్రమ వినియోగానికి తగిన సూచనలు చేయాలని కోరారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మరియు ఇహెచ్ఎస్ జిల్లా కమిటీ సభ్యులయిన ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ ఇహెచ్ఎస్ ఆసుపత్రిలో కొంత రోగులే చెల్లించాల్సి వస్తోందన్నారు. ప్రత్యేకంగా రూమ్ కేటాయించడం లేదు, జనరల్ వార్డులతో ఉంచుతున్నారు. వైద్య పరీక్షలు పూర్తిచేసి సిహెచ్ఎస్ క్రిందకు వస్తుందా? రాదా? చెబుతామని డబ్బులు గుంజుతున్నారని, రోగికి వైద్యం అందించ కుండా బేరసారాలకు దిగుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేస్తే వైద్యం సరిగా అందదేమోనని బాధితులు భయపడుతున్నారని, సిహెచ్ఎస్‌లో వైద్యం అనగానే ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నారని తగిన చర్యలు తీసుకోవడం ద్వారా ఈ పద్ధతులు మార్చాలన్నారు.

డాక్టర్ దయాకర్ మాట్లాడుతూ డిశ్చార్జి అయిన వారంలోపు ఫిర్యాదు చేసినా తగిన చర్యలు తీసుకోవచ్చునని తెలియజేశారు. మొదట మిత్ర టీం లీడరు, జిల్లా కో-ఆర్డినేటర్‌లకు ఫిర్యాదు చేయాలన్నారు. ఎన్‌టిఆర్ వైద్య సేవా యాప్ ద్వారా ఏయే సేవలు ఎక్కడ అందుబాటులో ఉంటాయో తెలుసుకోవచ్చునని తెలియజేశారు.

ఇహెచ్ఎస్‌ను సక్రమంగా వినియోగించుకొనే విధంగా అందరం ప్రయత్నం చేద్దామన్నారు. ఈ కమిటీలోని ఇతర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### సిపిఎస్ జాతాకు వినూత్న కార్యక్రమాలు చేపట్టాలి



నెల్లూరులోని యుటియఫ్ జిల్లా కార్యాలయంనందు జిల్లా జూన్ 3న జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య అధ్యక్షతన జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు కార్యక్రమాల వివరాలు, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి కార్యక్రమాలను సమీక్షించి మండలాలవారీగా వర్క్‌షాపు నిర్వహించి సభ్యత్వ క్యాంపెయిన్ సకాలంలో పూర్తి చేయాలని, సభ్యత్వం కోటాను అధిగమించాలని పిలుపునిచ్చారు. చిత్తూరు నుండి వచ్చే సిపిఎస్ జాతాకు వినూత్న కార్యక్రమాలతో విజయవంతం చేయాలని తెలియజేశారు.

భవన నిర్మాణాన్ని దృష్టిలో పెట్టుకొని ఫండు వసూళ్ళు చేయాలని, భవిష్యత్ కర్తవ్యాలన్నీ జిల్లాలో విజయవంతానికి జిల్లాశాఖ కృషి చేయాలని కోరారు. తదుపరి సమావేశం చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను ఆమోదించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి హాజరై సందేశమి చ్చారు. ఆఫీసు బేరర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు హాజరైనారు.

**చిత్తూరు జిల్లా**

## ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించండి




**పలమనేరు :** నాణ్యమైన విద్య, సామాజికాంశాల బోధన, నైతిక విలువలు, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు గల ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు యుటియఫ్ పలమనేరు డివిజన్ శాఖ పిలుపునిచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే సదుపాయాలు, కలిగే ప్రయోజనాలను తెలియజేసే కరపత్రాన్ని స్థానిక యుటియఫ్ డివిజన్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, సమదుస్తులు (యూనిఫాం), నోట్‌బుక్స్ ఉచితంగా ఇవ్వడమే కాక మధ్యాహ్న భోజనం, వారానికి 3 కోడిగ్రుడ్లతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సమాజంలో ఏర్పడే అవరోధాలను, వ్యక్తిగతంగా ఏర్పడే సమస్యలను సమర్థంగా ఎదుర్కొనే శక్తికలిగి ఉంటారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. దీనిని ఉద్యమంలా అన్ని మండలాలకు, పాఠశాలలకు తీసుకెళ్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సోమచంద్రారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ, జిల్లా కార్యదర్శి సిపి ప్రకాష్, డివిజన్ నాయకులు కృష్ణమూర్తి, నాగభూషణం, పురుషోత్తం, కోదండరెడ్డి, మురళీకృష్ణ, షణ్ముగం, హరికృష్ణ, రమేష్‌బాబు, ప్రసన్నకుమార్, రాజేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలి నెలవారి పదోన్నతులు చేపట్టాలి




రెండు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ సంఘాల పోరాటం ద్వారా సాధించుకున్న ఉమ్మడి సర్వీస్ రూల్స్ ప్రభుత్వ విధానాలవల్ల అమలుకు నోచుకోవడం లేదని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ఆరోపించారు. జూన్ 7న కడపలో జరిగిన యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

ఉమ్మడి సర్వీస్‌రూల్స్ సాధన ద్వారా తమకు పదోన్నతులు వస్తాయని ఆశించిన ఉపాధ్యాయ లోకానికి ప్రభుత్వ వైఖరి వల్ల తీవ్ర నిరాశ ఎదురైందన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న సర్వీస్‌రూల్స్ పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనందువల్లే సర్వీస్‌రూల్స్ సమస్య న్యాయస్థానంలో వివాఆదంగా కొనసాగుతున్నదని ఆరోపించారు. న్యాయస్థానంలోని వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించకపోవడాన్ని బట్టిచూస్తే ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వ వైఖరి ఏంటో అర్థమవుతోందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి న్యాయస్థానంలోని వివాదాన్ని పరిష్కరించి, సర్వీస్‌రూల్స్‌ను అమలు చేయాలన్నారు. ఈలోపల పాత పద్ధతిలోనే నెలవారి పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పదోన్నతులు ఇవ్వకపోతే ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతుందన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు లేకుండా విద్యారంగ పరిరక్షణ ఎలా సాధ్యమవుతుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ విద్యా సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా ప్రభుత్వం, విద్యాశాఖ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకపోగా కొత్త సమస్యలను సృష్టిస్తున్నదని ఆరోపించారు.


రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో డ్రాయింగ్ మరియు పంపిణీ అధికారు (డిడిఓ)ల సంఖ్యను కుదించి, తద్వారా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అధికారాల్లో కోత విధించేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న సౌకర్యాలను కాలరాయాలని చూస్తే సహించేదిలేదన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని, వెంటనే పదోన్నతులు నిర్వహించి, బదిలీలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం ఈ ఏడాది సాధారణ బదిలీలు నిర్వహించకుండా దొడ్డిదారి బదిలీలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నదని, వెంటనే ఆ ఆలోచనను విరమించు

కోవాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా సంవత్సరంలోనైనా ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు చేపట్టాల్సివస్తుందని వారు హెచ్చరించారు.

సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.విజయకుమార్, ఎస్.వి.సుబ్బరాజు, ట్రెజరర్ బి.హరిప్రసాద్, సహాధ్యక్షులు డి.క్రిష్ణారెడ్డి, రూతు ఆరోగ్య మేరి, జిల్లా కార్యదర్శులు ఎస్.జాబీర్, ఎస్.రవికుమార్, జి.ప్రేమ్ కుమార్, పి.మహేష్, రమణ, గంగన్న, శశిధర్, జి.శ్రీనివాసులు, మస్తానయ్య, దేవదత్తం, జె.జయరామయ్య, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు చేసే వరకు ఉద్యమం



**రాయచోటి :** కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేవరకు ఉద్యమం కొనసాగు తుందని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ హెచ్చరించారు. జూన్ 8న రాయచోటిలో జరిగిన యుటియఫ్ రాయచోటి డివిజన్ మధ్యంతర కౌన్సిల్ సావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు డిమాండ్‌తో జులై 25వ తేదీ నుండి ఆగస్టు 5 వరకు రాష్ట్ర వ్యాప్తంగా "ప్రచార జాతా"లు నిర్వహిస్తామని, అందులో భాగంగా కడప జిల్లాలో కూడా 3 రోజుల పాటు జాతాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావస్తున్నా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ, సమరూప దుస్తులు సరఫరా మరియు సైకిళ్ళ పంపిణీ ఊసే లేదన్నారు. తక్షణమే పిఆర్‌సి చైర్మన్‌ను నియమించి, దాని కాలవ్యవధిని యేడాది నుండి 6 నెలలకు కుదించాలన్నారు.

ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.జాబీర్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయ సంఘాలు పోరాటం ద్వారా సాధించుకున్న సర్వీస్‌రూల్స్ ప్రభుత్వ వైఖరి వల్ల అమలుకు నోచుకోలేదన్నారు.

ఈ కార్యక్రమంలో గాలివీడు యుటియఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.గోపాల్ నాయక్, రాయచోటి యుటియఫ్ మండల ప్రధానకార్యదర్శి సి.రాజారమేష్, సుండుపల్లె యుటియఫ్ ప్రధాన కార్యదర్శి పి.రఫి, రామాపురం యుటియఫ్ ప్రధానకార్యదర్శి శ్రీకాంత్, సయ్యద్‌బాష, ఉమాశంకర్, సుబహాన్, హఫీజుల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పాఠ్యపుస్తకాలు వెంటనే సరఫరా చేయాలి




యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ప్రాంతీయ మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు సరఫరా చేయకుండా పాఠశాలలు ప్రారంభించడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కనీసం పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించలేని పాఠశాల విద్యా కమీషనరు విద్యాశాఖ మంత్రి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీన పరచటానికి విద్యాశాఖ, ప్రభుత్వం ఆ దిశలో పనిచేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగానికి ప్రత్యామ్నాయంగా ప్రైవేటు, కార్పొరేట్ విద్యారంగా లను బలోపేతం కావటానికి ఎర్రతివాచి పరుస్తున్నదన్నారు. పాఠ్య పుస్తకాలలోని పాఠ్యాంశాలు కాలం చెల్లినవిగా ఉన్నాయని ఆరోపిం చారు. విద్యార్థుల నిజజీవితానికి ఉపయోగపడే విధంగా పాఠ్యాంశాలు రూపొందించాలని డిమాండ్ చేశారు.

ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపరీకరణ చేసుకొని దోచుకున్నవాడికి దోచుకున్నంత అన్నట్లు సామాన్య మధ్య తరగతి ప్రజలు ఉద్యోగుల నుండి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ఈ దోపిడీ అరికట్టాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహిస్తున్నదన్నారు. రాబోయే కాలం ప్రభుత్వ విద్యారంగం బలో పేతానికి ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్ట టానికి ఐక్యఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ కె.గంగన్న, కార్యదర్శి సి.వి. రమణ, నాయకులు ఇబ్రహీం, రమణ, లక్ష్మీనారాయణ, టి.మురళీ, సుజీత్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

### హెల్త్‌కార్డులు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో అమలు చేయాలి

ఎన్‌టిఆర్ వైద్యసేవ కడపలో ఏర్పాటుచేసిన ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాల నాయకుల సమావేశంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు మాట్లాడుతూ ఇహెచ్‌ఎస్ ద్వారా అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో క్యాష్‌లెస్ వైద్య సేవలు అందించేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ వైద్య సేవలో కేవలం 1 గంట సమయం మ్తామే మినహాయించి, మిగిలిన పరీక్షలకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రకాల జబ్బులకు పేరుపొందిన ఆసుపత్రులు లేనందున, హైదరాబాద్‌లోని అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించు కొనుటకు హెల్త్‌కార్డులు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలన్నారు.

తమిళనాడు, బెంగుళూరులోని ఆసుపత్రులలో కూడా వైద్యం చేయించుటకు హెల్త్‌కార్డులు ఉపయోగ పడాలన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు పాత ప్యాకేజీ రేట్లు ప్రభుత్వం ఇస్తున్నందున బిల్లులకు సంబంధించిన మొత్తంలో ఎక్కువ కోత విధిస్తున్నారు. కావున ప్యాకేజీ రేట్లు ఆధునీకరించి సవరించాలని డిమాండ్ చేశారు.

**కర్నూలు జిల్లా**

**యూనిఫాం, పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం తగదు**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప పేర్కొన్నారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో తాలూక అధ్యక్షుడు కె.లక్ష్మన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పున:ప్రారంభం నాటికే పుస్తకాలు పంపిణీ పూర్తికావాల్సి వుండగా, వారం రోజులు గడుస్తున్నా జిల్లా కేంద్రానికే పుస్తకాలు రాలేదని, ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శమని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు యూనిఫామ్స్ సకాలంలో పంపిణీ చేసిన పరిస్థితి లేదు. పాఠశాలలు ప్రారంభమై 6,7 నెలలు గడిచాక తీరిగ్గా పంపిణీ చేస్తున్నారు. సకాలంలో అందించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాగమణి, రాఘ వేంద్ర, కౌలన్న, రవి, భాస్కర్, వీరభద్రయ్య, ప్రసాద్, ఉమాపతిలు పాల్గొన్నారు.

**ప్రపంచబ్యాంక్ షరతులకు తలొంచారు**

**ఆదోని అర్బన్ :** పాలకులు అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంక్, ప్రపంచ వాణిజ్య సంస్థల షరతులకు తలొగ్గారని, అందులో భాగంగానే ఉద్యోగులకు పెన్షన్ రద్దు చేశారని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప అన్నారు. జూన్ 11న స్థానిక యుటియఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేంతవరకు ఉద్యమించేందుకు జులై మూడోవారంలో రాష్ట్ర జాతాను లేపాక్షి నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో జులై 30,31 ఆగస్టు 1వ తేదీ వరకు సిపిఎస్ జాతా సాగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులను చైతన్యపరిచి సిపిఎస్ రద్దుకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి హనుమంతు మాట్లాడుతూ పాఠశాలలు పున: ప్రారంభం అవుతున్నా పాఠ్యపుస్తకాలను పూర్తిగా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. పండిట్ పిఇటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని, నెలవారీ పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఏకరూప దుస్తుల పంపిణితోపాటు పాఠశాల గ్రాంట్, ఇతర నిధులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ఖాజా హుసేనయ్య, గాదిలింగ, మల్లయ్య, నారాయణ, సుధాకర్, రాముడు, సునీల్‌రాజ్, జంబు లింగయ్య, శేకన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

**పాఠ్య పుస్తకాల పంపిణీలో ప్రభుత్వం విఫలం**

**ప్యాపిలి :** వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున: ప్రారంభమైన వెంటనే పాఠ్యపుస్తకాలు సిద్ధంగా ఉంచాల్సిన ప్రభుత్వం ఆ మేరకు విఫలమైందని యుటియఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ విమర్శించారు. జూన్ 14న ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలు పున:ప్రారంభమై మూడు రోజులైనప్పటికీ పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీ విషయంలో స్పష్టత రాకపోవడం బాధాకరమన్నారు. అధికారుల అలసత్వం, సమన్వయ లోపం వంటి అనేక కుంటి సాకులతో ఈ యేడాది కూడా ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను సకాలంలో పంపిణీ చేయలేకపోయిందని ఎద్దేవచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పాఠ్యపుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు.

**డివిజన్‌స్థాయి ప్రాంతీయ సమావేశం**



**డోన్ :** కర్నూలు జిల్లా డోను పట్టణంలో యుటియఫ్ డోను డివిజన్ స్థాయి ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జూన్ 10న మండల శాఖ అధ్యక్షులు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి డోను, ప్యాపిలి, కృష్ణగిరి, వెల్దుర్తి మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మరియు మండలాల కార్యదర్శులు, కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. నరసింహుడు మాట్లాడుతూ యుటియఫ్ సభ్యత్వం క్యాంపెయిన్, జనరల్ ఫండ్, భవన నిధి విరాళాలు గురించి తెలియజేశారు. జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకై రాష్ట్రశాఖ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి, ఎన్ఎస్ బాబు, నరసింహారెడ్డి, మాణిక్యంశెట్టి, ప్రసాద్‌రెడ్డి, రఘు, అంజనప్ప తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఫ్యాప్టో ఆందోళనలు**

సమస్యల పరిష్కారానికై జులై 11న విజయవాడలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప పిలుపునిచ్చారు. స్థానిక ప్రాంతీయ

కార్యాలయంలో కె.లక్ష్మన్న అధ్యక్షతన ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్‌రూల్స్ సమస్య పరిష్కారం కాకపోవడంతో గత ఆగస్టు నుండి ప్రమోషన్స్ నిలిచిపోయాయి. ఫలితంగా అనేకమంది ఉపాధ్యాయులు ప్రమోషన్స్ పొందకనే రిటైర్ అయినారు.

ప్రమోషన్స్ పోస్టులు భర్తీ కానందున పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకంగా వుంది కావున పాత పద్ధతిలో నెలవారీ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, సైకిళ్ళు ఇవ్వకపోవడం విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శన మన్నారు. జులై 4 మరియు 11 తేదీలలో జరిగే మహాధర్నాలో ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్.నాగమణి, రాఘవేంద్ర, పెద్దారెడ్డి, రాజు, కౌలన్న, పాపయ్య, నల్లారెడ్డి, భీమేష్, దావీదు, రవికుమార్, వీరభద్రయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురం జిల్లా

### భోజన పథకాన్ని ప్రైవేట్‌కు అప్పగించొద్దు

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే ఉద్య మిస్తామని ప్రజా సంఘాల నాయకులు స్పష్టం చేశారు. జూన్ 23న స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏపి మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.నాగమణి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్‌వివి రమణయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధానక్యాదర్శి ఓ.నల్లప్ప, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఈటె నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కసాపురం ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్య చంద్ర యాదవ్ మాట్లాడారు. ప్రైవేట్ ఏజెన్సీలకు మధ్యాహ్న భోజన పథకం అప్పగించి కార్మికుల పొట్ట కొట్టేందుకు ప్రభుత్వం సిద్ధపడుతోందని మండిపడ్డారు. పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం, కస్టర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలన్నారు. వర్కర్లు, హెల్పర్లు కనీస వేతనం రూ.5వేలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జులై 1న జిల్లా సదస్సు, 9న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించాలని సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు తీర్మానించారు. నాయకులు శ్రీనివాసులు, బాలరంగయ్య, అనిల్, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొన్నారు.

### జులై 3వ వారంలో సిపిఎస్ రద్దుకై రాష్ట్ర జాతా

జిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల యం. సుధాకర్ అధ్యక్షతన జరిగింది. యుటియఫ్ సిపిఎస్ రద్దుకై రాష్ట్ర జాతాను అనంతపురం జిల్లా లేపాక్షి నుండి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రకటించారు.

యుటియఫ్ జిల్లా విస్తృత కార్యవర్గానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ పాలక వర్గాలు అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంక్, ప్రపంచ వాణిజ్య సంస్థ షరతులకు తలొగ్గి ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్‌ను రద్దు చేశాయని, పెన్షన్ సాధనకోసం అనేక ఉద్యమాలు జరిగినప్పటికినీ ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని దీని రద్దుకై యుటియఫ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులలో చైతన్యం పెంచి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రకటించారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ ప్రసంగిస్తూ రెండు రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభమౌతున్నా ఉచిత పాఠ్యపుస్తకాలను పాఠశాలలకు చేర్చడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు ఏకరూప దుస్తులకు, పాఠశాలలకు సంబంధించిన గ్రాంట్లు, నిధులు మంజూరు చేయాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, పిఇటి పండిట్ పోస్టులను అన్నింటినీ అప్‌గ్రేడ్ చేయాలని, అప్‌గ్రేడ్ అయిన పోస్టులన్నింటినీ ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని, నెలవారీ పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.


జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్‌వివి రమణ్యలు మాట్లాడుతూ లేపాక్షి నుండి ప్రారంభమయ్యే జాతాను విజయవంతం చేయాలని, సిపిఎస్ రద్దు అచ్చేవరకు అన్ని డిపార్ట్‌మెంట్లలోని సిపిఎస్ & ఓపిఎస్ ఉద్యోగులు కలిసి పోరాటం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు నాగేంద్రబాబు, సహాధ్యక్షులు గోవిందరాజులు, జిల్లా కార్యదర్శులు అనిల్‌కుమార్, రామప్పచౌదరి, సరళ, దేవేంద్రమ్మ, ప్రమీళమ్మ, సాయినాథ్‌బాబు, రఘురామయ్య, శ్రీరాములు, నరసింహప్ప నాయకులు మోహన్‌బాబు, రామాంజ నేయులు, ఖాన్, సురేష్, రామకృష్ణ, శేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

### స్టడీ సర్కిల్ వర్క్‌షాప్

అనంతపురం జిల్లా కార్యాలయంలో స్టడీసర్కిల్ వర్క్‌షాప్ జిల్లా స్టడీసర్కిల్ వర్క్‌షాప్ కన్వీనర్ నాగేంద్రబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి దాదాపుగా 35మంది పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్టడీసర్కిల్ అంటే ఏమిటి? ఎందుకోసం? దాని ఆవశ్యకత ఏమిటి? స్టడీసర్కిల్ నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి? ఏ దృక్పథంతో బోధించాలి అన్న విషయాలను విపులంగా వివరించడం జరిగింది. అధ్యయనం చేయకపోతే స్టడీసర్కిల్, సంఘాన్ని నడపలేము అని అన్నారు. బలమైన నూతన కార్యకర్తలు తయారుచేసుకోవడానికి స్టడీసర్కిల్స్ ఉపయోగపడతాయని, కారల్‌మార్క్స్, అంబేద్కర్‌ల మాటలను ఉదహరిస్తూ వివరించారు.




(తరువాయి 31వ పేజీలో)

# మోడల్ స్కూల్స్ టీచర్ల ధర్నాలు

**శ్రీకాకుళం జిల్లా**

### మోడల్ స్కూల్స్‌ను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి



మోడల్ స్కూల్స్‌ను ఎమ్మెల్సీ కమిటీ సిఫార్సుల మేరకు వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని, మోడల్ పాఠశాలలను మరింత బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట జూన్ 27న ఏపిఎంఎస్‌టిఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖలతో ధర్నా నిర్వహించడం జరిగిందని అధ్యక్ష, ప్రధానకార్యదర్శి పి.వాసుదేవ రావు అన్నారు. మోడల్ స్కూళ్ళపై విధాన నిర్ణయం ప్రకటించి, ఉపాధ్యాయులకు సర్వీస్‌రూల్స్, పెన్షన్ స్కీమ్, కారుణ్య నియామకాలు వంటి సదుపాయాలను వెంటనే కల్పించాలని రాష్ట్ర గౌరవాధ్యక్షులు గుంట లక్ష్మీనారాయణ కోరారు. జిల్లా అధ్యక్షులు పి.వాసుదేవ రావు మాట్లాడుతూ అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్న ఈ పాఠశాలల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఖండించారు. జిల్లా ప్రధానకార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇదే నిర్లక్ష్య వైఖరిని కొనసాగించి నట్లైతే జులై 13న భారీ స్థాయిలో ఇబ్రహీంపట్నంలోని పాఠశాల కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కమిటీ మోడల్ స్కూళ్లను ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించుటకు సిఫార్సు చేసినా ప్రభుత్వం పెడచెవిన పెట్టడం సరికాదన్నారు. ధర్నా అనంతరం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.వాసుదేవరావు, బి.సురేష్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు జి.లక్ష్మీనారాయణ, జెసి-2ని కలిసి మోడల్ స్కూళ్ల సమస్యలను ప్రభుత్వానికి నివేదించాల్సిందిగా కోరారు.

**విశాఖపట్నం జిల్లా**

### మోడల్ స్కూల్స్‌ను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి




మోడల్ స్కూల్స్‌ని రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వైఎఆర్‌కె ప్రసాద్ డిమాండ్ చేశారు. జివిఎంసీ గాంధీ విగ్రహం దగ్గర జూన్ 27న ఏపి మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అత్యంత సాధారణ మైన విద్యార్థులతో గ్రామీణ ప్రాంతాలలో అద్భుతమైన ఫలితాలు సాధించడానికి కారణమైన మోడల్ స్కూల్ రెగ్యులర్ సిబ్బంది ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.బోసుబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన ఎమ్మెల్సీ కమిటీ రిపోర్టును, సూచనలను అమలుచేసి మోడల్ స్కూల్స్‌ను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. సిబ్బందికి 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు వై.చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్వీస్‌రూల్స్‌ని వెంటనే విడుదల చేయాలని, కారుణ్య నియమకాలు చేపట్టాలన్నారు.

ఏపిఎంఎస్‌టిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి డిహెచ్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదలచేసి, హక్కుల సాధనకై ఏపి ఎంఎస్‌టిఎఫ్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.జాజులు మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్‌లను సాధించుకునేందుకు యుటియఫ్ సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మోడల్ స్కూల్స్ సిబ్బంది, టీచర్‌లు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**

### మోడల్ స్కూళ్లను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి




మోడల్ స్కూళ్లను రాష్ట్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూన్ 27న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్కూళ్లను తమ ఆధీనంలోకి తీసుకొని 010 హెడ్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్స్ ప్రారంభించి ఐదేళ్లయినా సర్వీస్ రూల్స్ విడుదల చేయకపోవడం దారుణమన్నారు.

ఫెడరేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.నరసింహారావు మాట్లాడుతూ మోడల్ స్కూల్స్‌లో ఎమ్మెల్సీల కమిటీ సిఫార్సులను

అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూళ్లలో పనిచేస్తూ మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాల్లో కారుణ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు సిహెచ్ సామ్రాజ్యం మాట్లాడుతూ ప్రిన్సిపల్, పిజిటి పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్స్, హాస్టల్స్ చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. పిజిటి ఎస్కే హుస్సేన్, పిజిటి డి.హైమారావు మాట్లాడుతూ పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

### నెల్లూరు జిల్లా

### మోడల్ స్కూళ్లలోని సమస్యలను పరిష్కరించాలి




మోడల్ స్కూళ్లలోని సమస్యలను పరిష్కరించాలని ఏపి ఎంఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.జయరామయ్య, జె.సంధ్యశ్రీ డిమాండ్ చేశారు. మోడల్ స్కూళ్లలోని సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయులు నగరంలో జూన్ 27న ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీలు చేసిన సిఫార్సులను అమలు చేయాలన్నారు. పిఆర్‌సి, కరువుభత్యం, 3వ వార్షిక ఇంక్రిమెంట్ల బకాయిలు చెల్లించాలని కోరారు. రిక్వెస్ట్ బదిలీలను వెబ్‌కౌన్సిలింగ్ పద్ధతిలో నిర్వహించాలన్నారు. సర్వీస్‌రూల్స్ విడుదల చేయాలన్నారు. కారుణ్య నియామకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్స్ పోస్టులను 100శాతం పిజిటిలతో, 70 శాతం పిజిటి పోస్టులను టిజిటిలతో ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలన్నారు. ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సును 58 నుండి 60 ఏళ్లకు పెంచాలని కోరారు. హిందీ పిజిటి పోస్టులను కేటాయించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలన్నారు. మోడల్ స్కూళ్ళు, వసతిగృహాల చుట్టూ ప్రహరీలను నిర్మించాలని కోరారు. ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు అందజేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటరామయ్య, నెల్సన్‌కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### చిత్తూరు జిల్లా

### మోడల్ స్కూల్స్ టీచర్లకు న్యాయం చేయాలి

మోడల్ స్కూళ్లను రాష్ట్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకొని, అందులో పనిచేస్తున్న టీచర్లకు న్యాయం చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏపిఎంఎస్‌టిఎఫ్ ఆధ్వర్యాన జూన్ 27న చిత్తూరులో జరిగిన ధర్నాలో ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మెరుగైన ఫలితాలతో విద్యార్థులను ఆకర్షిస్తున్న మోడల్ స్కూల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసుకొని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.




010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, ఎమ్మెల్సీల కమిటీ సిఫార్సులను అమలు చేయాలన్నారు. మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు న్యాయం చేసేలా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయుల ఆందోళనకు యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ధర్నాలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా

### మోడల్ స్కూల్స్‌ను ప్రభుత్వమే నిర్వహించాలి





మోడల్ స్కూల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి తీసుకొని ఈ స్కూల్స్ బాధ్యతను ప్రభుత్వమే పర్యవేక్షించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ స్కూల్స్‌లో పనిచేస్తున్న టీచర్స్‌కు ప్రత్యేక సర్వీస్‌రూల్స్‌ను ప్రభుత్వం రూపొందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఏపి మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (యుటియఫ్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు జూన్ 27న దర్నా చేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జున అధ్యక్షతన జరిగిన ధర్నాలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, రాష్ట్ర సీనియర్ నాయకులు డి.రామశేషయ్య, జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సోమయ్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎలాంటి సర్వీస్‌రూల్స్ కూడా లేవన్నారు. ఎమ్మెల్సీ కమిటీలు ఇచ్చిన సిఫార్సులను వెంటనే అమలు చేయాలన్నారు.

పిఆర్‌సి, కరువు భత్యం, వార్షిక ఇంక్రిమెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. రిక్వెస్ట్ బదిలీలను వెబ్‌కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాలన్నారు. కారుణ్య నియామకాలను చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ పోస్టులతోపాటు ఈ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకే పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ వయస్సును 60 సం॥లకు పెంచాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీరి సమస్యల పరిష్కారానికై దృష్టి వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలను చేపడతామని వారు హెచ్చరించారు. ధర్నా అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి జి.వెంకటేశంను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలన్నింటిని నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీచ్చారు.

**అనంతపురం జిల్లా**

**మోడల్ స్కూల్ టీచర్లను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి**



జిల్లాలోని మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వం తన ఆదీనంలోకి తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ డా॥ ఎం.గేయానంద్, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 27న నగరంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్ టీచర్లను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇతర ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా 010 హెడ్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ టీచర్లకు సర్వీస్‌రూల్స్ విడుదలచేసి, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు, డిఏ, పిఆర్‌సి బకాయిలను వెంటనే చెల్లించాలని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఏపిఎంఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ వెబ్‌కౌన్సిలింగ్ ద్వారా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని, హిందీ పిజిటి పోస్టులను మంజూరు చేయాలన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్‌కుమార్ మాట్లాడుతూ దశలవారీగా నియామకమైన పిజిటి, టిజిటి, పిఆర్‌సి, ఫిట్‌మెంట్ తేడాను సరిచేయాలన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఉపాధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ టిజిటిలకు పిజిటి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రంలో ఎస్‌టిఎఫ్‌ఐ జిల్లా ప్రధానకార్యదర్శి సూర్యచంద్రయాదవ్, ఏపి ఎంఎస్‌టిఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**(28వ పేజీ తరువాయి)**

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ స్టడీసర్కిల్స్‌ను మన జిల్లాలో 13 చోట్ల నెలకొక్కమారు ఖచ్చితంగా నిర్వహించాలని, విషయము రాష్ట్ర కేంద్రం నుండి జిల్లా కేంద్రము నుండి వస్తుందని, దానికి పత్రికలలో వచ్చిన వాటిని అదనముగా జోడించి స్టడీసర్కిల్ నిర్వహించాలన్నారు.

అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్‌వివి రమణయ్యలు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు, సిపిఎస్ జాతా, సిపిఎస్ కమిటీల ఏర్పాటు, మహిళా వర్క్‌షాప్ తదితర భవిష్యత్ కర్తవ్యాలను గూర్తి తెలపడమైనది.

ఈ వర్క్‌షాప్‌నకు జిల్లా కార్యదర్శులు వెంకట్రామిరెడ్డి, అనిల్, సుధాకర్, రామప్పచౌదరి, రఘురామయ్య, అశ్వత్తప్ప, సుధాకర్, ప్రమీళమ్మ, రాష్ట్ర కౌన్సిలర్స్ దేవేంద్రమ్మ, నరసింహప్ప, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, నాయకులు రఘు, భూతన్న, జోగప్ప, ఖాన్, సురేష్, మధు, ప్రసాద్, హనుమంత్‌నాయక్, నారాయణ, పెక్షావలి, పోతప్ప, కదిరిప్ప, శ్రీనివాసులు, శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎస్ రద్దు కోరుతూ రాష్ట్ర జాతా**

**ధర్మవరం అర్బన్:** సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జాతా నిర్వహించనున్నట్లు యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వివి రమణయ్య తెలిపారు. జులై 1 పట్టణంలోని యుటియఫ్ కార్యాలయంలో యుటియఫ్ కోశాధికారి శెట్టిపి జయచంద్రారెడ్డి అధ్యక్షతన యుటియఫ్ కార్యకర్తల ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీమ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుకోసం అనేక ఉద్యమాలు చేసినప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని విమర్శించారు. యుటియఫ్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోసం నిర్వహించే ప్రత్యేక ఉద్యమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలిసి పోరాడాలన్నారు. పాఠశాలలు తెరచినా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోం దన్నారు. వెంటనే పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. బదిలీలు నిర్వహించి పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. జులై 21నుంచి చేపట్టే సిపిఎస్ రద్దు కోసం రాష్ట్ర జాతాను అనంతపురం జిల్లా లేపాక్షి మండలం నుంచి ప్రారంభించనున్నామన్నారు. సమావేశంలో యుటియఫ్ నాయకులు ఆంజనేయులు, నాగేంద్రకుమార్, అమర్‌నాథ్‌రెడ్డి, మల్లేసు, రాంప్రసాద్, హరికృష్ణ, చంద్రమౌళిరెడ్డి, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

**ప్రాంతీయ సమావేశాలు**

జూన్ 14,15 తేదీలలో జిల్లా వ్యాప్తంగా 8 కేంద్రాలలో ప్రాంతీయ సమావేశాలు నిర్వహించడం జరిగింది. తాడిపత్రి, కళ్యాణ దుర్గం, ధర్మవరం, పెనుగొండ, మడకశిర, హిందూపురం, రాయ దుర్గం, పుట్టపర్తి కేంద్రాలలో ప్రాంతీయ సమావేశాలు నిర్వహించి పలు సమస్యలపై చర్చించడం జరిగింది. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.సుధాకర్, రమణయ్యలతోపాటు జిల్లా ఆఫీస్ బేరర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆయా కేంద్రాలలో పాల్గొనడం జరిగింది.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

**శ్రీకాకుళం జిల్లా**

### సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు



జిల్లాలోని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో డిఇఓ జాప్యం చేయడం తగదని యుటియఫ్ పేర్కొంది. కార్యాలయంలో అందు బాటులో లేకుండా ఉపాధ్యాయ సంఘాలపై వివక్షత చూపటాన్ని నిరసిస్తూ జులై 14న డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తు న్నట్లు తెలిపింది. జూన్ 19న స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో డిఇఓకి యుటియఫ్ జిల్లా కమిటీ సభ్యులు కలిసి ధర్నా నోటీసు అందజేశారు. యుటియఫ్ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మార్చి 18న ధర్నా నోటీ ఇచ్చినప్పుడు చర్చలకు పిలిచిన డిఇఓ ఇప్పటివరకు వాటిని పరిష్కరించలేదన్నారు. లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. వంగర ఎంఇఓ అవినీతిపై చర్యలు తీసుకోవాలని, ఫిబ్రవరి మొదటి వారంలో ఫిర్యాదు ఇచ్చినా ఇంకా పరిష్కారం చూపలేదన్నారు. ఆయనపై చర్యలు తీసుకోకపోగా అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బదిలీల్లో తప్పులు చేసిన వారిపై చర్యలు తీసు కోవాలని యుటియఫ్ ఆందోళన చేస్తే వారిని కోరుకున్న చోటుకు బదిలీ చేశారన్నారు.

రణస్థలం మండలం పైడి భీమవరం హైస్కూల్‌లో గణిత ఉపాధ్యాయిని రెండు ఇంక్రిమెంట్లు కోత విధించారని ప్రస్తావించారు. దీనిపై ప్రశ్నిస్తే కమీషనర్‌కు క్లారిఫికేషన్ కోసం రాయడం వెనుక అంతర్యమేమిటని ప్రశ్నించారు. గత బదిలీల్లో ఎనిమిది ఏళ్ల నిండిన ఉపాధ్యాయునికి బదిలీ చేసినా ఇంతవరకు ఎందుకు రిలీవ్ చేయలేదని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన ధనుపరం స్కూల్‌లో 8వ తరగతి మంజూరుకు అవసరమైన ఫైలును రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. డిఇఓ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలకు పరిష్కారం కోరుతూ ఆందోళన చేస్తున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. డిఇఓకు నోటీసు ఇచ్చిన వారిలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్, జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు, రాష్ట్ర కౌన్సిలర్ జి.సురేష్, జిల్లా కార్యదర్శి దండు ప్రకాశ రావు, ఎన్.రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

### జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్‌కి ప్రాతినిధ్యం



ఏజెన్సీలో పనిచేస్తున్న మైదానప్రాంత ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, భవిష్య నిధి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూన్ 23న జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు యం.రాంబాబ్ ఈ ప్రాతినిధ్యంలో పాల్గొన్నారు. భవిష్యనిధి సమస్యలపై కూడా ప్రాతినిధ్యం చేయడమైనది.

### ఏపిజిఎల్ఐ సమస్యలపై ప్రత్యక్ష చర్య నోటీసు



ఏపిజిఎల్ఐ బాండ్లు విడుదల చేయాలని, క్లయిమ్స్ పరిష్కరించా లని, మిస్సింగ్ క్రెడిట్స్ సరిచేయాలని, పది రోజులలో సమస్యలన్నిం టినీ పరిష్కరించాలని లేని యెడల ప్రత్యక్షచర్య చేస్తామని యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఇచ్చిన నోటీసుపై డిప్యూటీ డైరెక్టర్ జిల్లా శాఖను చర్చలకు పిలిచి సమస్యల పరిష్కారానికి లిఖితపూర్వక హామీనిచ్చారు.

### మెడికల్ రీయింబర్స్‌మెంట్ సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష చర్య నోటీసు

ప్రభుత్వ సామాన్య ఆసుపత్రినందు పేరుకుపోయిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులన్నీ పదిహేను రోజులలో పరిష్కరించాలని లేని యెడల ప్రత్యక్షచర్య చేస్తామని యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లాశాఖ ఇచ్చిన నోటీసుపై సూపరింటెండెంట్ సానుకూలంగా స్పందించి కేవలం ఐదు రోజులలో బిల్లులన్నింటినీ పరిష్కరించి జిల్లా శాఖాధికారి కార్యాలయానికి పంపడం జరిగింది.

## గుంటూరు జిల్లా

### ఉపాధ్యాయుడి వేతన స్థిరీకరణలో నిర్లక్ష్యంపై ఎమ్మెల్సీల మండిపాటు

మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడి వేతన స్థిరీకరణలో నెలకొన్న జాప్యంపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాల సుబ్రహ్మణ్యం, బొడ్డు నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల్లోపు సమస్య పరిష్కరించాలని మున్సిపల్ పరిపాలన శాఖ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాసరావుకు అల్టిమేటం విధించారు. నెల్లూరు నగరపాలక సంస్థలోని పాఠశాలలో మూడేళ్ల కిందట స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన కె.వెంకటేశ్వర్లకు వేతన స్థిరీకరణ చేయకుండా మున్సిపల్ ఆర్‌టి కార్యాలయంలో జూన్ 21న ఆర్‌డి శ్రీనివాసరావును కలిసి చర్చించారు.

యుటియఫ్ అధ్యక్షుడు షేక్ సాబ్జీ మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన ఒక ఉపాధ్యాయుడి పే ఫిక్సేషన్ చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఆర్‌డి కార్యాలయంలో సమస్యను దాటవేసేందుకు ప్రయత్నించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆర్నెల్లకిందట ఇదే సమస్యపై ఆర్‌డిని కలిసినప్పటికీ ఫలితం లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించ కుంటే తాను నిరాహారదీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడారు. ఆర్‌డిని కలిసిన వారిలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, నెల్లూరు నాయకులు మధు, పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

### పాఠ్యపుస్తకాలను వెంటనే పాఠశాలలకు అందించాలి



ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ వెంటనే పాఠశాలలకు అందించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారికి యుటియఫ్ జిల్లాశాఖ పక్షాన జూన్ 13న ప్రాతినిధ్యం చేయడం జరిగింది. పాఠ్యపుస్తకాలు అందకపోవుట, అడ్మిషన్లపై ప్రభావం చూపుతుందని బోధనకు ఆటంకం ఏర్పడుతుందని తెలిపారు. అదే విధంగా స్కూల్ యూనిఫామ్స్ కూడా సకాలంలో అందించాలని కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం సరైంది కాదని తెలిపారు.

వారంరోజుల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అన్ని పాఠశాలలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో యుటియఫ్ పక్షాన నిరసన కార్యక్రమాలు చేపట్టుట జరుగుతుందని తెలుపుతూ మెమోరాండం సమర్పించుట జరిగింది. డిఇఓను కలిసి ప్రాతినిధ్యం చేసిన వారిలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వర రావు, ఎం.హనుమంతరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి పి.ఐ.పాల్‌రాజు తదితరులు అన్నారు.

## నెల్లూరు జిల్లా

### ఏపి జిఎల్ఐ సమస్యలు పరిష్కరించాలి

ఏపి జిఎల్ఐ సమస్యలను పరిష్కరించాల్సిన కోరుతూ నెల్లూరు జిల్లా శాఖ పక్షాన జాయింట్ డైరెక్టర్‌కు జూన్ 27న ప్రాతినిధ్యం చేశారు. పెండింగ్‌లో ఉన్న లోన్లు, క్లోజర్లు తక్షణమే పరిష్కరించాలని, మిస్సింగ్ క్రెడిట్స్ జమ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ప్రాతినిధ్యం చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని, పరిష్కరించకపోతే కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రాతినిధ్యం చేసినవారిలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మస్తానయ్య, నవకోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీహరి, జిల్లా కార్యదర్శి మధుసూధనరావు తదితరులున్నారు. సమస్యలపై జాయింట్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## అనంతపురం జిల్లా

### మోడల్ స్కూల్ సమస్యలు పరిష్కరించాలి

మోడల్ స్కూల్స్‌లో పనిచేయుచున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌వివి రమణయ్య, ఏపిఎంఎస్‌టిఏఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్, ప్రతాప్ రెడ్డి తదితరులు జూన్ 13న జిల్లా విద్యాశాఖాధికారిని కలిసి వినతిపత్రము ఇవ్వడమైనది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జిలాన్ మాట్లాడుతూ మోడల్ స్కూల్స్‌లో పనిచేయుచున్న వారు ఏపిపిఎస్‌సి వారు నిర్వహించిన డిగ్రీ లెక్చరర్స్ పరీక్షల యందు ఉత్తీర్ణులై డిఎల్‌గా సెలెక్ట్ అయినారు. అయితే కార్యాలయ సిబ్బంది వారిని రిలీవ్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని, దీనివల్ల ఆ ఉపాధ్యాయులు సర్వీస్‌రూల్స్ కోల్పోయే ప్రమాదం ఉందని, వెంటనే వారిని రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌వివి రమణయ్య, ఏపిఎంఎస్‌టిఏఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్‌లు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పోలీస్ వెరిఫికేషన్ సంబంధించిన పత్రాలు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి చేరాయి. ఇంతవరకు సర్వీస్ రెగ్యులరైజేషన్, ప్రొబిషన్ పీరియడ్ చేయలేదని, అన్ని జిల్లాలలో జిల్లా విద్యాశాఖాధికారులే డిక్లేర్ చేశారని, ఈ జిల్లాలో కూడా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పామిడి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల జీతాలు ఆపారని అవి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి వెంటనే స్పందిస్తూ వారిని రిలీవింగ్ కమీషనర్‌కి తెలుపుతూ ప్రొసిండింగ్స్ తయారు చేయమని ఆదేశించారు. కమీషనర్‌ని క్లారిఫికేషన్ అడిగి ప్రొబిషన్ డిక్లేర్ మరియు సర్వీస్ రెగ్యులరైజేషన్ చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. పదవీ విరమణ మరుసటిరోజే పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లింపు
 **జిఓ ఎంఎస్ నం.100 ఆర్థిక; తేది.27.06.2018**
2. ఉద్యోగుల సేవాపుస్తకాలు ఇ-సేవా పుస్తకాలుగా మార్పు
 **జిఓ ఎంఎస్ నం.99 ఆర్థిక; తేది.27.06.2018**
3. డిఎస్సి 2008 హామీ పత్రాల టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు
 **జిఓ ఆర్‌టి నం.140 విద్య; తేది.27.06.2018**
4. పదవ పిఆర్‌సి బకాయిలు చెల్లింపు
 **జిఓ ఎంఎస్ నం.98 ఆర్థిక; తేది.26.06.2018**
5. రిటైరైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అర్ధవేతన సెలవు నగదుగా చెల్లింపు
 **జిఓ ఎంఎస్ నం.90 ఆర్థిక; తేది.08.06.2018**
6. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు డ్రాయింగ్ అధికారాలుగా మండల విద్యాశాఖాధికారులు
 **జిఓ ఎంఎస్ నం.155 విద్య; తేది.03.07.2018**
7. 11వ వేతన సంఘం కమీషనర్ నియామకం
 **జిఓ ఎంఎస్ నం.1451 ఆర్థిక; తేది.03.07.2018**
8. డిఎస్సి-2008 హామీ పత్రాల ఉపాధ్యాయుల నోషనల్ ఇంక్రిమెంట్లపై డిఎస్సి ఉత్తర్వులు
 **ఆర్‌సి నం.3150/ఇఎస్‌టిటి-III/2015 సియస్‌సి, తేది.29.06.2018**
9. 6 నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ప్రారంభించుటకు సూచనలు
 **ఆర్‌సి నం.758/పిఎస్-1/2018 సిఎస్ఇ; తేది.2.7.2018**
10. క్లస్టర్ రిసోర్స్‌పర్సన్స్‌కు టిఏ పెంపుదల
 **ఆర్‌సి నం.స్పెషల్/ఏపిఎస్ఎస్ఏ/ఏ9/2018 ఎస్‌పిడి; తేది. 27.06.2018**
11. రాష్ట్రంలో 65 బిసి రెసిడెన్షియల్ పాఠశాలల మంజూరు
 **జిఓ ఎంఎస్ నం.12 బిసి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్; తేది.26.06.2018**
12. మున్సిపల్ పాఠశాలల్లో పని సర్దుబాటు మరియు పార్ట్ టైం ఉపాధ్యాయుల సమావేశం
 **సర్క్యులర్ ఆర్‌ఓసి నం.11021/29/2016/జె3 డిఎంఏ; తేది.22.06.2018**
13. ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల సర్దుబాటు
 **ఆర్‌సి నం.1882/ఇఎస్‌టిటి-/2017 సిఎస్ఇ; తేది.22.06.2018**
14. విద్యాశాఖలో డిడిఓల రేషనలైజేషన్
 **లెటర్ మెమో నం.20027/1/2018-బిజి-II-ఫైనాన్స్; తేది. 06.05.2018**
15. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సమాంతర ఇంగ్లీషు మీడియం సెక్షన్లు
 **ఆర్‌సి నం.29/ఏఎల్ఇ/2017 సిఎస్ఇ; తేది.07.06.2018**
16. అప్‌గ్రేడెడ్ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం
 **ఆర్‌సి నం.423/ఏపిఎస్ఎస్ఏ/110/మైనార్టీ/2017 ఎస్‌పిడి తేది.06.2018**

## యుటియఫ్ భవన శంకుస్థాపన



**నూజివీడు :** నూజివీడు ప్రాంతీయ కార్యాలయం మనకు గత ఏప్రిల్ నెలలో కొన్న స్థలమునందు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ 01.07.2018 ఉదయం 10 గంటలకు శంకుస్థాపన చేసినారు. నూజివీడు ఏరియాలో ఈ కార్యాలయం ఈ ప్రాంతంలోని ఉపాధ్యాయులకు కీలక పాత్ర వహిస్తుందని, ఉద్యమాలకు నెలవుగా ఉండాలని 6 నెలలలో కార్యాలయాన్ని పూర్తి చేయాలని ఆయన సూచించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కార్యకర్తలకు కొదవులేదని వారినుంచి విరాళాలు స్వీకరించడానికి డోర్ క్యాంపెయిన్స్ నిర్వహించాలని కోరారు.


ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఏ. ఉమామహేశ్వరరావు, భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ మరియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు జి.శాంత కుమారి, ఆర్.వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా కమిటీ కో-కన్వీనర్ బి.అనురాధ, ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం నాయకుడు, సిఐటియు నూజివీడు డివిజనల్ కార్యదర్శి ఎం.రాజు, దాంబ్ మాజీ అధ్యక్షులు పి.జగదీశ్వరరావు, నాంబ్ అధ్యక్షులు పి.బోజప్ప, నూజివీడు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.రవి, ఎం.వి.విరూపాక్ష రావు, మూడు మండలాల నుండి ప్రధాన కార్యకర్తలు పాల్గొన్నారు.


అనంతపురంలో జిల్లా కార్యవర్గ సమావేశం


గుంటూరులో ఫ్యాప్టో సమావేశం



భీమవరంలో ఉద్యమ శిక్షణా తరగతులు

## ప్రాతినిధ్యాలు


అనంతపురం మోడల్ స్కూల్ సమస్యలపై
జిల్లా విద్యాశాఖాధికారికి ప్రాతినిధ్యం


తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యం


శ్రీకాకుళంలో ఎస్‌టిఎఫ్ఐ, ఏఐఎస్‌జిఇఎఫ్
పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం


నెల్లూరు ఏపిజిఎల్ఐ సమస్యలపై
సంచాలకులకు ప్రాతినిధ్యం



కడప ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యం


నెల్లూరు ఆఫీస్ బేరర్ల సమావేశం


కర్నూలు ఉద్యమ శిక్షణా తరగతులు


శ్రీ శాఖమూరి వెంకటేశ్వర్లు, ఎస్ఏ (ఎస్ఎస్), ఎంపియుపిఎస్
బూదవాడ, చీమకుర్తి (మం), ప్రకాశం జిల్లా.
రిటైర్మెంట్ సందర్భంగా రాష్ట్ర సంఘానికి రూ.2000/- విరాళం


యుటియఫ్ సీనియర్ నాయకులు శ్రీమతి కె.జాన్సీ లక్ష్మీబాయి
వారి భర్త అనఘా వెంకటసుబ్బారావు సీనియర్ మేనేజర్, సిండికేట్ బ్యాంక్
రిటైర్మెంట్ సందర్భంగా రాష్ట్ర సంఘానికి రూ.2000/- విరాళం ప్రకాశం జిల్లా.


యుటియఫ్ గుంటూరు జిల్లా పూర్వ కార్యదర్శి శ్రీ ఎం.వి.సీతారామయ్య-రుక్మాదేవి
వివాహ షష్టిపూర్తి మహోత్సవం సందర్భంగా రాష్ట్ర సంఘానికి రూ.5000/- విరాళం


శ్రీ ఎల్.జయరాజు, ఎస్ఏ (ఎస్ఎస్), జెడ్‌పిహెచ్ఎస్
కడవకుదురు, సినగంజాం (మం), ప్రకాశం జిల్లా.
రిటైర్మెంట్ సందర్భంగా రాష్ట్ర సంఘానికి రూ.2000/- విరాళం


యుటియఫ్ ఒంగోలు రూరల్ అధ్యక్షులు
శ్రీ సోము వెంకటరంగారెడ్డి, పద్మావతి గార్ల చిన్న కుమారుడు వివేక్, హారికల
ఆదర్శ వివాహ సందర్భంగా రాష్ట్ర సంఘానికి రూ.5000/- విరాళం

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 07/07/2018 Dt. of Posting 11,12/07/2018 No.of Pages : 36 Licence No. D/VJ/159/2018-20

మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు


అనంతపురంలో


చిత్తూరులో



గుంటూరులో



తూర్పుగోదావరిలో

ధర్నా కార్యక్రమాలు


కృష్ణాలో




కర్నూలులో



పశ్చిమగోదావరిలో


అనంతపురంలో


పశ్చిమగోదావరిలో



విజయనగరంలో



కడపలో



గుంటూరు ఆర్‌డి కార్యాలయం వద్ద ధర్నా



చిత్తూరులో

To

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao